ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

గురువారం 12, జూన్ 2025 | 16 పేజీలు




16వ పేజీలో...

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు

కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహా దారు సంజీత్

ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

ప్రజలకు సరఫరా చేసే తాగునీరు నాణ్యతను రెగ్యులర్‌గా పరీక్ష చేయాలి



# నేటి నుంచి మోగనున్న బడి గంట

వివరాలు 8లో..

రెండు నెలలు విద్యా ప్రవేశ్‌పరీక్షల షెడ్యూల్ ప్రకటన

7 కు పెంచిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు

నెలలో మూడవ శనివారం నో బ్యాగ్ డే

యోగ, పఠనం అమలు

## పండుగ వాతావరణంలో పాఠశాలలు పున : ప్రారంభం

ప్రతి సంవత్సరం పుస్తకాలు, యూనిఫామ్ అందించడంలో జాప్యం జరుగుతుండడంతో ఈసారి పాఠశాలలో పునప్రారంభం రోజున అందించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని నేటి నుండి ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల మహిళలకు సమావేశాలు నిర్వహించి మండల స్థాయిలో విద్యాశాఖ అధికారులు సూచనలు చేశారు.

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త : వేసవి సెలవులు ముగిసాయి. 50 రోజుల పాటు ఆటపాటల్లో మునిగితేలిన విద్యార్థులు ఇక ఆటపాటలకు సెలవు ఇచ్చి నేటి నుండి బడిబాట పట్టనున్నారు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నేడు పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. ఇక విద్యార్థులంతా బడికి వెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. వేసవి సెలవుల్లో బంధువుల ఇళ్లకు, పలు ప్రాంతాలకు వెళ్లిన విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకున్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు. ఈనెల 6న బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. 19 వరకు బడిబాట జరుగుతుంది. రోజుకో కార్యక్రమాన్ని బడిబాటలో గ్రామాల్లో ఉపాధ్యాయులు నిర్వహిస్తూ పాఠశాలల్లో విద్యా ర్థుల నమోదుకు చర్యలు తీసుకుం టున్నారు. నేడు పండుగ వాతా వరణంలో పాఠశాలలను పునః ప్రారంభి స్తారు. ఈ మేరకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చర్యలు తీసుకుం టున్నారు. పాఠశాలల పరిసరాలను శుభ్రం చేసి మామిడి తోరణా లతో అలంకరించి పున ప్రారంభం చేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నత అధి కారులు ఆదేశాలు జారీ చేశారు. నేడు విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ అందజేయనున్నారు.

మొక్కలు లేని ఇండస్ట్రియల్ పార్క్



8వ పేజీలో...

# హరిత.. సంహారం

ఇండస్ట్రియల్ పార్కులో జరిగిన పనులు ఎమ్మెల్యేకు తెలుసా

మొక్కే కదా అనుకుంటే దాంట్లో లక్షలు దాగున్నాయి

సమగ్ర విచారణ జరపండి

**సత్తుపల్లి, ప్రభాతవార్త**

మొక్కే కదా అనుకుంటే పొరపాటు ఆ మొక్కల మాటున లక్షలు దాగున్నాయి అనేది గమనించాల్సిన విషయం. ఇండస్ట్రియల్ పార్కు ఆవరణలో కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు పెంచితే పర్యావరణాన్ని పరిరక్షించొచ్చు అనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ మొక్కలకు 15 లక్షల రూపాయలు నిధులు కేటాయించింది. ప్రభుత్వం లక్ష్యం మంచిదే కానీ ఇక్కడ అందుకు భిన్నంగా ఈ పథకం ను ఇంజనీరు కాంట్రాక్టర్ కుమ్మక్కై లక్షలు మింగేసిన ఉదంతం ఈ ప్రాంతంలో చర్చినియాంకంగా మారింది. ఇన్ని లక్షల రూపాయలు మంజూరైనఈ పథకం కింద ఇక్కడ నెల క్రితం మొక్కలు నాటినప్పటికే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు తెలియక పోవటం గమనార్హం. నియోజకవర్గంలో ఏ పథకం మంజూరైనప్పటికీ పనులు మొదలు వేసే సమయంలో గాని ,

ఖమ్మం మహిళా మార్ట్‌ను సందర్శించి పిండివంటలను కొనుగోలు చేసిన కలెక్టర్



16వ పేజీలో...

# ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా వ్యాపారం నిర్వహించాలి



6వ పేజీలో...

## దిశ సమావేశం వాయిదా : జిల్లా కలెక్టర్ జితేష్ వి.

కొత్తగూడెం, జూన్ 11 - ప్రభాతవార్త:

# అమాయక ఆదివాసీలపై యుద్ధం ప్రకటించిన మోడీ, షా

- రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న కేంద్రం చర్యలను ఎండగట్టాలి
- ఆపరేషన్ కగార్ ముమ్మాటికీ రాజ్యాంగ ఉల్లంఘనే
- వామపక్ష, విపక్షాల సదస్సులో నేతలు



కొత్తగూడెం, జూన్ 11 – ప్రభాతవార్త: మధ్యభారతంలోని అమాయక ఆదివాసీ గిరిజనులపై ప్రధాని మోడీ, హుమ్ మంత్రి అమిత్ షా యుద్ధం ప్రకటించి హత్యాకాండకు పాల్పడుతోందని, ఈ చర్యలను దేశ ప్రజలు ముక్తకంఠంతో కండించాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సీపీఎం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్, టిజెఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాథం, మాస్ లైన్ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు గౌస్ పాషా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అనుదీప్, బిఎస్పి జిల్లా నాయకులు కురుమళ్ల శంకర్, టిపిఎఫ్ జిల్లా నాయకులు ప్రశాంత్ పిలుపునిచ్చారు.

మంగళవారం ఖీశేషగిరిభవన్‌ఖిలో జరిగిన వామపక్ష, విపక్షాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని, ఆదివాసీ చట్టాలను కేంద్రప్రభుత్వం ఉల్లంగించి ఖీఆపరేషన్ కగార్‌ఖిపేరుతో దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని, అమాయక ఆదివాసీ బిడ్డలను పొట్టనపెట్టుకుంటోందని ఆరోపించారు.

దేశ రక్షణకోసం సరిహద్దుల్లో ఉండాల్సిన సైనికులను ప్రజలకోసం పోరాడుతున్న మావోఇస్టులపైకి ఉసిగొల్పుతూ హత్యలకు ప్రేరేపిస్తోందని విమర్శించారు.

2026 నాటికి మావోయి స్టులను లేకుండా చేస్తామని అమిత్ షా ప్రకటించడాన్ని దేశ ప్రజలు కోరుకోవడం లేదని, పేదరిక నిర్మూలన, పూర్తి స్థాయిలో విద్య, వైద్యం, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని బాధ్యతగా కేంద్ర పాలకులు ప్రకటిస్తే ప్రజలు స్వాగతిస్తారని అన్నారు. అటవీ ప్రాంతంలో ఖనిజ సంపదకు కావలా దారులుగా ఉన్న గిరిజనులను, మావోయిస్టులను మట్టిబెట్టి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఖీఆపరేషన్ కగార్‌ఖికు కేంద్రం తెరలేపిందని ఆరోపించారు.

తక్షణమే ఖీఆపరేషన్ కగార్‌ఖి పేరుతో జరుపుతున్న హత్యాకాండకు స్వస్తి చెప్పి శాంతి చర్చలను కేంద్రం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. గౌని నాగేశ్వరరావు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, కె ఉమర్, కల్తీ వెంకటేశ్వర్లు, సతీష్, గోపాల్ రావు, దేవదానం, భూక్యా రమేష్, కృష్ణయ్య, సంజీవ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని దేవరకొండ మున్సిపాలిటీ

**ఆదాయం వస్తున్నా అరకోర వసతులతో కొట్టుమిట్టు లాడుతుంది**

**అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడి తప్పుతుంది**





**దేవరకొండ, జూన్ 11, ప్రభాతవార్త:** దేవరకొండ మున్సి పాలిటీ పరిస్థితి అద్వానంగా తయారయింది. గ్రామ, నగర పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా హోదా పెరిగిన సమస్యలు మాత్రం వెంటాడుతూనే ఉన్నాయి. ఆశించిన మేరకు పట్టణ పారిశుద్ధం విషయంలో వెనుకబడి పోగా దానికి తగిన పురోగతి కనిపించక పోవడంతో పట్టణ ప్రజలు అవస్థలు పడాల్సిన పరిస్థితి ఉంది. ఏ ప్రభుత్వం వచ్చినా ఎందరు అధికారులు మారిన దేవరకొండ పట్టణ ప్రజల బతుకులు మాత్రం మారడం లేదు. జాతీయ రహదారికి విస్తరణలో భాగంగా రహదారికి ఇరువైపులా పాదాచారుల కోసం అధికారులు ఫుట్ పాత్ లు నిర్మించారు. నేడు పట్టణంలోని చిన్న, పెద్ద దుకాణ యజమానులు వారి వ్యాపారాల కోసం ఫుట్ పాత్ లను అక్రమించు కున్నారు. దీంతో పాదాచారులు నడవలేని దుస్థితి పట్టణంలో నెలకొంది. నేటికీ ఈ ఫుట్ పాత్ సమస్య బావిలో కప్పలా ఉండి పోయింది. గతంలో గ్రామ, నగర పంచాయతీగా ఉన్న దేవరకొండ, అనంతరం 2018 సంవత్సరంలో మున్సి పాలిటీగా మారింది. ప్రస్తుతం మున్సిపాలిటీ విస్తీర్ణం 26.27 ఎస్ క్యూ కి.మీ, 20 వార్డులు, నివాస గృహాలు 8489, పట్టణ జనాభా 36245, ఓటర్లు 21590 వేలకు పైగా ఉన్నాయి. ఆస్తి పన్ను, నీటి పన్ను, లే అవుట్ ఫీజు, భవన నిర్మాణ అనుమతుల ఫీజు, మంచినీటి నల్ల కనెక్షన్ ఫీజు, మొదలగు వివిధ రకాల పన్నులు మున్సిపాలిటీకి ప్రజలు కట్టాలి. ప్రతి సంవత్సరానికి దేవరకొండ పట్టణ ప్రజలు పనులు రూపంలో సుమారు 3 కోట్లకు పైగా కడతారు. అధిక మొత్తంలో ఆదాయం వస్తున్నా నేటికీ పట్టణ ప్రజలు మాత్రం మున్సిపాలిటీ అందించే అరకొర వసతులతో కొట్టుమిట్టులాడుతున్నారు. పలు కాలనీలా రోడ్లు మాత్రం అధ్వానంగా ఉండడంతో నడవడానికి ప్రజలు, స్కూల్ విద్యార్థులు, వృద్ధులు, వాహన దారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. కొన్ని కాలనీలలో మరి బురదలో నడవక తప్పదు. మిషన్ భగీరథ పేరుతో కాలనీలలో రోడ్లను తవ్వి అసంపూర్తిగా పూడ్చడం ద్వారా దుమ్ము, దూళి రావడమే గాక అదే క్రమంలో చినుకు పడితే చాలు రోడ్లు కాలనీ అనే తేడా లేకుండా చిత్తడిగా మారుతున్నాయి. ప్రస్తుతం మున్సిపాలిటీ అభివృద్ధి మాత్రం ఘోరంగా మారింది. పలు కాలనీలలో సిసి రోడ్లు, లైట్లు లేవు, గుంతల రోడ్లతో ప్రజలు ప్రతిరోజు భయ పడుతున్నారు. అధికారులలో సరైన చిత్తశుద్ధి లేకపోవడంతో లక్ష్యం గాడి తప్పు తుందని పట్టణ ప్రజలు వాపోతున్నారు. అధికారులు వేలకు వేలు వేతనాలు తీసుకుంటూ ప్రజలకు మాత్రం న్యాయం చేయలేక పోతున్నారు. పన్నుల రూపంలో ప్రజలను ముక్కు పిండి వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వారికి సమయానికి సేవలందించలేకపోతున్నారని విమర్శలు నేటికీ ప్రజల నుండి వెలు వెత్తు తున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలలో మొత్తం ఇదే తంతు నడుస్తుంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మున్సిపాలిటీ అధికారుల పని తీరును పర్యవేక్షించి ప్రజలకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం

జూన్ 11 ప్రభాతవార్త తిప్పర్తి



పాదూరి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరుతుందని తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాదూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు తిప్పర్తి మండలంలోని మామిడాల లో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కొండేటి దుర్గా. కొత్తపల్లి సువార్త ఇంటి భూమి పూజ కార్యక్రమాన్ని మాజీసర్పంచ్ బొల్లెద్దు నాగరాణి అంబేద్కర్ తో కలిసి నిర్వహించారు ఈ సందర్భంగా పాదురి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని పేద ప్రజలకు అందజేయడమే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మండల అభివృద్ధి ధ్యేయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మరిన్ని నిధులు తో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి నిరుపేదకు ఇండ్లు ఇచ్చి వారి కల నెరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మామిడాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అప్పల వెంకన్న. నగిరి వెంకన్న. ఆబిదాస్ నాగరాజు. కందుల సైదులు. గోనె కరుణాకర్. బోడ రాజశేఖర్ మోషె కొత్తపల్లినవీన్. కలమ్మ. నాగలక్ష్మి శ్రీ. శ్రీను తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి రెవెన్యూ సదస్సులు



నాయబ్ తహశీల్దార్ ప్రాంక్లిన్ ఆల్బర్ట్

**కట్టంగూర్, జూన్ 11, ప్రభాతవార్త** గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూముల సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర భారతి చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని కట్టంగూర్ మండల డిప్యూటీ తహశీల్దార్ ప్రాంక్లిన్ ఆల్బర్ట్ పేర్కొన్నారు. బుధవారం రెవిన్యూ శాఖ అధ్వర్యంలో మండలంలోని కట్టంగూర్, పరడ, గ్రామాలలో రెవిన్యూ సదస్సు లను నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ ప్రాంక్లిన్ ఆల్బర్ట్ మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే భూ భారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా వివిధ రకాల భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరిం చినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మాలలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిరిగిరి కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రియదర్శిని, జూనియర్ అసిస్టెంట్ భాగలక్ష్మీ గ్రా. రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్ ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీయస్ సేవలను పొందాలి

**చిట్యాల, జూన్ 11, ప్రభాతవార్త**

ఐసీడీయస్ ఆధ్వర్యంలో గ్రామాలలోని అంగన్వాడీల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని చిట్యాల మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. చిట్యాలలోని ఐసీడీయస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని ఇతర సేవలను పొందాలని సూచించారు. అనంతరం అంగన్వాడి కంద్రాలలో వారానికి రెండుమార్లు ఎగ్ బిర్యాని భోజనాన్ని అందించనున్న కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీఓ జయలక్ష్మీ, ఎంఈఓ సైదానాయక్ ఏపీఎంపీఓ వెంకటమ్మ. సూపర్వైజర్ సునిత, అంగన్వాడి టీచర్లు అరుణ. అపర్ణ బుజ్జమ్మ, మమత, జ్యోతి, శోభారాణి, కృష్ణవేణి పాల్గొన్నారు.

# అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 128 మందికి జరిమానా

**కొత్తగూడెం లీగల్, జూన్ 11 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 128 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు బుధవారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్.ఐ తుంగ రాకేష్, జి . విజయ ల కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా నల్గురు (4) ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా, జరిమానా విధించాగా చెల్లించారు. కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్.ఐ. కె. నరేష్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా పది మంది (10) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా, అట్టి జర్మానాలు చెల్లించారు. టూ టౌన్ ఎస్ హెచ్ ఓ అప్పటి టి . రమేశ్ కుమార్, ఏం. సెల్వరాజ్ వాహన తనిఖీ చేయుచుండగా (3) ముగ్గురిని ఆపి బ్రీత్ ఏనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం త్రాగి వాహనం నడుపుతున్నట్టుగా రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా వారు న్నేరం అంగీకరించి జరిమానా చెల్లించారు. కొత్తగూడెం త్రీ టౌన్ ఎస్ . ఐ. పురుషోత్తం, తమ బృందంతో వాహన తనిఖీ చేస్తూ్నడగా పన్నెండు (12) మందిని ఆపి బ్రీత్ ఏనలైజర్ ద్వారా పరీక్షంచగా మద్యం త్రాగి వాహనము నడిపినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా నేరం అంగీకరించి, జరిమానా చెల్లించారు. సుజాతనగర్ పరిధిలో ఎస్ . హెచ్.ఓ. ఎమ్.రమాదేవి తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా ఇరవై ఆరుగురు (26) మంది ని బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం సేవించినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరమును అంగీకరించి, జరిమానా లు చెల్లించారు. పాల్వంచ రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ బి. సురేష్ తమ సిబ్బందితో వాహన తనిఖీ చేయుచుండగా 15 మంది వాహనంలను ఆపి వారిని బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షించగా చంద్రుగొండ ఎస్ హెచ్ ఓ పి. శివరామకృష్ణ వారి బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా (10 )మంది వాహనదారులు బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లు రుజువైనది వెంటనే కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకొని మేజిస్ట్రేట్ ముందు జరిమానా చెల్లించారు.మద్యం సేవించినట్లు రుజువైనది. వెంటనే కోర్టులో ప్రవేశపెట్టగా కోర్టులో నేరం ఒప్పుకుని జరిమానా చెల్లించారు. చుంచుపల్లి ఎస్ హెచ్ ఓ జి. రవికుమార్ తమ వాహన తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా ఇరువది మంది (20) వ్యక్తులను బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా వారు నేరం ఒప్పుకొని మేజిస్ట్రేట్ ముందు జరిమానా చెల్లించారు. ములకలపల్లి ఎస్.హెచ్.ఓ. కిన్నెర రాజశేఖర్ తమ బృందంతో వాహన తనిఖీ చేయుచుండగా( 30) మందిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం సేవించినట్లుగా రుజువుకాగా కోర్టులో ప్రవేశపెట్టారు. కోర్టులో నేరం అంగీకరించి జరిమానా చెల్లించారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మమాట అంగన్‌వాడీ బాట

**- పాల్గొన్న డీడబ్ల్యూవో స్వర్ణలత లెనీనా**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 11 - ప్రభాతవార్త:**

మండలంలోని హమాలీ కాలనీలో ఉన్న అమ్మ మాట... అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారిణి స్వర్ణలత లెనీనా, సీడీపీవో లక్ష్మీప్రసన్నలు పాల్గొని పరిశీలించారు. రెండున్నర సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీలో చేర్చాలని తల్లులకు వివరించడం జరిగింది. మొదటి రోజు పిల్లలకు ఎగ్ బిర్యానీ చేసి డిడబ్ల్యూ చేతుల మీదుగా పెట్టడం జరిగింది. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారం, ఇతర పోషకాహారాలు, వసతులు, సౌకర్యాల గురించి వివరించారు. స్వయంగా తల్లులతో మాట్లాడి అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్ విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, ఐసిపిఎస్ కళ్యాణి, స్కూల్ టీచర్ భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహ సందర్శనలు చేసి రెండున్నర సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీల చేర్చాలని తల్లిదండ్రులను కోరడం జరిగింది.




# రోటోసిల్ వ్యాక్సిన్‌ను ప్రారంభించిన డీఎంహెచ్‌వో

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 11 - ప్రభాతవార్త:**

మండలంలోని రేగళ్ల పీహెచ్‌సీలో బుధవారం రోటోసిల్ వ్యాక్సిన్‌ను డీఎంహెచ్‌వో డాక్టర్ ఎల్. భాస్కర్‌నాయక్ ప్రారంభించారు.రోటోసిల్ వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఇది పిల్లలలో విరేచన వ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.డాక్టర్ యు. తేజశ్రీ వ్యాక్సిన్, దాని మోతాదు షెడ్యూల్ గురించి వివరణాత్మక వివరణ ఇచ్చారు. సరైన ప్రభావాన్ని నిర్ధారించడానికి తగిన సమయంలో రెండవ డోస్ ఇవ్వడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు.ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు డాక్టర్ స్వప్న. డాక్టర్ జి. నాగభూషణం (సిహెచ్‌ఓ) పాల్గొన్నారు, వీరితో పాటు రేగళ్ల పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు,



# ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలి



**లక్ష్మీదేవిపల్లి, జూన్ 11 - ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం సీతారాంపురంలో తల్లి పేరుతో మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఆయన బిజెపి కార్యకర్తలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ...స్వచ్ఛమైన గాలి కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నరేంద్ర మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ తల్లితోపాటు తాము ఒక మొక్క నాటి దేశంలో వాతావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు కార్యక్రమంలో బిజెపి నాయకులు బాదావత్ వినోద్ కుమార్, తారా సింగ్, లక్ష్మణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### విద్యుద్ఘాతంతో రైతు మృతి

**కూసుమంచి, జూన్ 11 (ప్రభాతవార్త) :**



విద్యుద్ఘాతంతో రైతు మరణించిన సంఘటన కూసుమంచి మండలంలోని జక్కేపల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపిన ప్రకారం వివరాలు...జక్కేపల్లి గ్రామానికి చెందిన దుస్సా ముత్తయ్య (55) బుధవారం సాయంత్రం సుమారు 5గంటల సమయంలో జక్కేపల్లి యేరు దగ్గర మోటార్ ఆన్ చేయడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తో మరణించాడని తెలిపారు. ఇదే విషయంపై ముత్తయ్య కుమారుడు దుస్సా బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

**- ఇరువురికి గాయాలు**

**కరకగూడెం, ప్రభాతవార్త:**

మండలంలోని బట్టుపల్లి పంచాయతీ పరిధిలోని రాళ్లవాగు వద్ద ఎదురెదురుగా వచ్చిన ద్విచక్ర వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో పద్మాపురం గ్రామానికి చెందిన వ్యక్తి, పినపాక మండలంలోని గోవిందాపురానికి చెందిన వ్యక్తి గాయపడ్డారు. వెంటనే స్పందించిన స్థానికులు ఇద్దరినీ 108 అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తరలించారు.



### పరిశుభ్రతను ప్రోత్సహించి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించాలి

**- ఎంఈఓ గడ్డం మంజుల**

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఖిస్వచ్ఛ మిత్రఖిలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కోర్సు డైరెక్టర్,ఎంఈఓ మంజుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 25 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,3 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన స్వచ్ఛ మిత్రలకు శిక్షణ ఇచ్చారు.వారి విధులలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు పెంచడం, టాయిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించడం వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. అలాగే పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలాలను కిచెన్ గార్డెన్లుగా పెంపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శిక్షణలో తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలల్లో పరిశుభ్రతను ప్రోత్సహించి, విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లుగా జె. వెంకటేశ్వర్లు, బి. బావ్ సింగ్, కె.సూర్యనారాయణ, ఎంఆర్సీలు జయబాబు, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వ్యవసాయ ఆధారిత రుణాల అవగాహన సదస్సు



*బూర్గంపహాడ్, జూన్ 12, ప్రభాతవార్త:*
బూర్గం పహాడ్ మండల పరిధిలోని కృష్ణసాగర్ ముసలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని రైతులకు సారపాక టౌన్ బ్రాంచ్ ఎస్ బి ఐ భద్రాచలం చర్ల రోడ్డు ఎస్బిఐ బ్రాంచ్ లా అధికారుల చే వ్యవసాయ ఆధారిత రుణాలపై అవగాహన సదస్సు బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో రైతులకు తమ బ్యాంకుల ద్వారా పలు రకాల రుణాలు అందిస్తామని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో క్రాప్ లోన్స్ క్రాప్ లోన్ పునరుద్ధరణ ట్రాక్టర్ రుణాలు మోలిక సదుపాయాలపై రుణాలు ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, పీఎం జె జె పి వై , పి ఎం ఎస్ బి వై వంటి పలు పథకాలపై అవగాహన కల్పించారు. పలు రకాల పొదుపు పథకాలపై వివరణాత్మకంగా వివరించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పంట రుణాలు పెండింగ్ బకాయిలు ఉన్న కొనడం జరిగింది సూచించారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలను గూర్చి వివరించారు .ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

# దరఖాస్తులకు ఆహ్వానం



*సారపాక ,జూన్ 11,ప్రభాతవార్త:*
బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక లో గల తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల ఇంటర్ కళాశాల 20252026 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్లకి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జ్యోతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం సిఇసి,హెచ్ఇసి గ్రూపుల కొరకు ఇంగ్లీష్ మీడియం లో ముస్లిం మైనారిటీ సీట్లు30, ఎస్టి3, ఓసి1 సీట్లు కలవు. రాష్ట్రంలో కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా అత్యుత్తమ ఫలితాలని అందిస్తూ, అత్యున్నత మైనటువంటి లెక్చరర్లతో ఉచితంగా సివిల్ సర్వీసెస్ ఉద్యోగాలకి, గ్రూప్స్ ఉద్యోగాలకి, సిఏ, లాసెట్ ,డైట్ సెట్ ప్రవేశ పరీక్షలకు కోచింగ్ ఇవ్వబడును. నాణ్యమైన విద్యతోపాటు ఉచిత భోజనం, ఉచిత వసతి సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఆసక్తి గల విద్యార్థులు 7331125355 ఈ నెంబర్ కి సంప్రదించగలరు.

## ఆదివాసీలపై హత్యా రాజకీయాలు తగవు..

**- ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక ఖండన**



*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*
బుధవారం దుమ్ము గుడెం మండలంలోని వీ. వీ. ఆర్. ఫంక్షన్లో ఆదివాసీ సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక. సమావేశం లో కుంజా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ,, భద్రాచలం నియోజకవర్గంలో ఒపథకం ప్రకారం. ఆదివాసీ యువత పై రకరకాల కారణాల సాకుగా చూపుతూ, హత్యలుచేస్తున్నారని, వీటిపై నిఘూవర్గాల వైపల్యం స్పష్టంగా కనిపిస్తుందని,సంఘనాయకులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఇటువంటి హత్యారాజకీయాల విషసంస్క తిని ప్రోత్స హిస్తున్న వారు ఎంతటి వారైనా,, కఠిన శిక్షపడేలా పోలీసు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి. ప్రశాంతమైన భద్రాచలం లో ఆదివాసీల పై కక్ష కట్టి,, హత్యలు చేయడమనేది. దేనికిసంకేతం? కొంతమంది గిరిజనేతరులు వాళ్ళ స్వార్ధ పూరిత, వ్యక్తి గత అవసరాలకోసం చేస్తున్న పనులకు అడ్డు వస్తున్నందుకా! లేదా వారితో సమాన జీవనం గడుపు తున్నందుకా!పక్కా ఏజెన్సీ ప్రాంతంలో జీవిస్తూ, వారిపైనే హత్యలు చేయడమనేది. వాళ్ళ మూర్ఖత్వానికి పరాకాష్ట. ఇటువంటి సంఘటనలు పునారావృతం కాకుండా, ప్రభుత్వం దోషులను కఠినంగా శిక్షించాలని, జరుగుతున్న పరిణామాలపై ఆదివాసీ లోకం నిశితంగా పరిశీలిస్తుందని, ఇకనైనా నిఘావర్గాలు మేల్కొని స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు .ఈసమావేశంలో గౌరవ అధ్యక్షులు కొమరం దామోదర రావు. కార్యదర్శి, కోడిచంటి పాల్గొన్నారు.

# మున్నూరు కాపు మండల అధ్యక్షుడిగా అంజయ్య



*చింతకాని ప్రభాతవార్త జూన్ 11:*
చింతకాని మండలం మున్నూరు కాపు నూతన మండల అధ్యక్షుడుగా మత్కేపల్లి గ్రామానికి చెందిన తిరుపతి అంజయ్య ను ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగిందని నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ల కృష్ణయ్య తెలిపారు... బుధవారం మండల పరిధిలో మత్కేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మండల మహాసభలో ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపులు ఉన్న గ్రామాలలో నూతన కమిటీ వేయడం జరిగిందని ఆయా గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు కూడా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సభ్యుల సమావేశంలో నూతన కమిటీని నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగినది అధ్యక్షులుగా తిరుపతి అంజయ్య, ,ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు వీరితోపాటు అన్ని కమిటీలను ఎన్నుకోవటం జరిగిందన్నారు. నూతన కమిటీలు ఎన్నుకున్న గ్రామాలు వివరాలు చింతకాని మండల మున్నూరు కాపు కమిటీ అధ్యక్షుడు తిరుపతి అంజయ్య, కార్యదర్శి కొడవగంటి మురళీకృ చింతకాని మండల మహిళా కమిటీ.... అధ్యక్షులు ధర్మపురి విజయలక్ష్మి, కార్యదర్శి తిరుపతి తులసి,చింతకాని టౌన్ కమిటీ అధ్యక్షుడు జాజాల చంద్రయ్య కార్యదర్శి కోడవగంటి రాంబాబు రామకృష్ణాపురం అధ్యక్షులు తిరుపతి గోవిందరావు, కార్యదర్శి చావడం సత్యం యం , నామవరం అధ్యక్షులు వలమల రామారావు, కార్యదర్శి తిరుపతి చలమయ్య నాగులవం చఅధ్యక్షులు కామిశెట్టి కోటేశ్వరరావు, కార్యదర్శి గుమ్మడి నవీన్,కోడుమూరు అధ్యక్షులు వెలిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యదర్శి దంతాలు రమేష్ రాఘవాపురం అధ్యక్షులు పయ్యావుల అశోక్, కార్యదర్శి ధర్మపురి హనుమంతరావు నాగినికొం డఅధ్యక్షులు పగడాల రాధాకృష్ణ కార్యదర్శి ఇమ్మడి శ్రీనివాసరావు లచ్చగూడెం అధ్యక్షులు గంటా కృష్ణ కార్యదర్శి గంటా నాగేశ్వరరావు గంటా నాగేశ్వరరావు పాతర్లపాడు అధ్యక్షులు జువ్వుశెట్టి వెంకటేశ్వర్లు కార్యదర్శి జువ్వుశెట్టి నాగేశ్వరరావు జగన్నాధపురం అధ్యక్షులు గమిడి ప్రసాద్ కార్యదర్శి గమిడి శ్రీనివాస రావు లను తదితరు గ్రామాలలో నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోవడం జరిగింది అన్నారు మున్నూరు కాపుల సంక్షేమానికి పెద్దపేట వేస్తామని అన్నారు

## ట్రేడ్ లైసెన్సులు తీసుకోవడం తప్పనిసరి

**- పట్టణంలో లైసెన్సు లేని వారికి నోటీసులు జారీ చేసిన కమిషనర్**

*మధిర జూన్ 11 ప్రభాతవార్త :*
వర్తక వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే ప్రతి ఒక్క యజమాని తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఆరిగల సంపత్ కుమార్ కోరారు. 100రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగముగా మధిర పట్టణంలో వర్తక వ్యాపార సముదాయాలను సిబ్బందితో కలిసి పరిశీలించిన ఆయన ట్రేడ్ లైసెన్స్ లేని దుకాణదారులకు నోటీసులను జారీ చేశారు. పట్టణములోని ప్రతి ఒక్క దుకాణం దారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని లేని యడల మున్సిపల్ యాక్ట్ ప్రకారం జరిమానా విధించబడుతుంది అని కమిషనర్ సంపత్ కుమార్ తెలిపారు.




## పేద రైతులకు చిన్న అరుణాచల క్షేత్రం చేయూత..

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో వెలిసియున్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచల క్షేత్రం ఆధ్వర్యంలో ఏరువాక పౌర్ణమి నీ పురస్కరించుకొని పేద ఆదివాసి రైతులకు చేయూతనందించారు మండల పరిధిలోని పాత మారేడు బాక గ్రామానికి చెందిన ఆదివాసి రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి 2000 రూపాయలను ఆర్థిక సహాయంగా ఆలయ వ్యవస్థాపకుడు శివ నాగ స్వామి అందించారు ప్రతి ఏటా ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని పేద ఆదివాసి రైతులకు పెట్టుబడి సహాయంగా చిన్న అరుణాచల క్షేత్రం ద్వారా ఈ సహాయాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు అలాగే విద్యా దీవెన ద్వారా ఉత్తమ ప్రతిభ ను కనబరిచిన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున ఐదుగురికి సహాయం అందించారు.. ఆదివాసి రైతు కుటుంబ సభ్యులు కళ్యాణ దాతలుగా ఉంచి శివపార్వతుల కళ్యాణం వారిచే నిర్వహించారు...

## పర్ణశాల పిహెచ్సి ఆధ్వర్యంలో వైద్య శిబిరం..

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



దుమ్ముగూడెం మండలం ఛత్తీస్గడ్ సరిహద్దు వలస గ్రామమైన బక్క చింతలపాడు గ్రామంలో పర్ణశాల పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రేణుకా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గర్భిణీ బాలింతలు, చిన్న పిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు అనంతరం వైద్య శిబిరంలో గ్రామంలో ఉన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు సీజనల్ వ్యాధుల పట్ల గ్రామ ప్రజలు అవగాహన కలిగి ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ వెంకట నర్సమ్మ హెల్త్ అసిస్టెంట్ నాగేశ్వరరావు ఏఎన్ఎంలు సావిత్రి పార్వతి ఎంఎల్ హెచ్పి శిరీష పలువురు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన బస్ చార్జీలు తగ్గించాలి..

*దుమ్ముగూడెం ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సు చార్జీలను పెంచి విద్యార్థులపై భారం మోపిందని బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్ష కార్యదర్శులు లంక శివ వాగే కృష్ణ లు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు ఒకపక్క మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు అని చెప్పి బస్సుల సంఖ్యను తగ్గించడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు తాజాగా విద్యార్థులు బస్ పాస్ చార్జీలు పెంచి మోయలేని భారం విద్యార్థులపై పడిందని వారు ఆరోపించారు తక్షణమే పెంచిన బస్ చార్జీలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు...

# పీవీకే గనిలో విషవాయువుల కట్టడి

## - కార్మికుల సామూహిక కృషికి దక్కిన అద్భుత విజయం



రుద్రంపూర్, జూన్ 11 - ప్రభాతవార్త:

పీవీకే 5 ఇన్క్లైన్ భూగర్భ గనిలో ఇటీవల సంభవించిన విషవాయువులు, అగ్నిప్రమాదాన్ని అదుపు చేయడంలో గని కార్మికులు, అధికారులు, సూపర్‌వైజర్ల సామూహిక కృషికి ఘన విజయం దక్కింది. ఈ అద్భుత విజయాన్ని సాధించిన కార్మికులను అభినందిస్తూ, ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో ఈరోజు పీవీకే 5 ఇన్క్లైన్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. పిట్ కార్యదర్శి కామ్రేడ్ షేక్ హుమాయూన్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ పాల్గొని కార్మికులను అభినందించారు. ఈ సందర్భంగా, ఏఐటీయూసీ యూనియన్‌లో వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లుగా పనిచేసి జేటీఓ, జేఎంఓలుగా పదోన్నతులు పొందిన ఈశ్వరయ్య, రాజేశ్వరరావులకు సన్మానం చేశారు. అనంతరం, గనిలో ఫైర్ మరియు విషవాయువులు వచ్చినప్పుడు వాటిని కట్టడి చేయడంలో ముందుండి పనిచేసిన అధికారులు, సూపర్‌వైజర్లు, కార్మికులకు ఏఐటీయూసీ యూనియన్ తరపున మెమెంటోలు, శాలువలతో సన్మానం జరిగింది. పిట్ కార్యదర్శి హుమాయూన్ మాట్లాడుతూ, గతంలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు గనిని సుమారు మూడు నెలల పాటు మూసివేసి, అక్కడ పనిచేస్తున్న 400 మంది కార్మికులను కొత్తగూడెం ఏరియాలోని ఇతర డిపార్ట్‌మెంట్‌లకు డిప్యూటేషన్‌పై పంపించడం జరిగిందని గుర్తుచేశారు. అయితే, ఈసారి వచ్చిన ప్రమాదాన్ని అద్భుతమైన సమన్వయంతో, గనిని రక్షించుకుంటూ, ఒక్క కార్మికుడిని కూడా బయటకు పంపకుండా ఉపద్రవాన్ని నియంత్రించగలిగామని తెలిపారు. ఇది కార్మికులు, అధికారులు, సూపర్‌వైజర్ల సమిష్టి కృషితోనే సాధ్యమైందని కొనియాడారు. కార్మికులను అభినందించడానికి వచ్చిన గని మేనేజర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ, విషవాయువుల విషయంలో అప్రమత్తమై, అత్యంత వేగంగా స్పందించిన పీవీకే గని కార్మికులు, సూపర్‌వైజర్లు, అధికారుల సమన్వయంతోనే ఈ ఉపద్రవాన్ని కట్టడి చేసి పీవీకే భూగర్భ గనిని రక్షించుకోగలిగామని అన్నారు. పీవీకే కార్మికులకు గుండె ధైర్యం ఎక్కువని, తనకు ఉన్న అండదండ కూడా ఇక్కడి కార్మికులేనని ఉద్వేగంగా తెలుపగా, కార్మికులు కరతాళ ధ్వనులతో ఆనందం వ్యక్తం చేశారు. బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ మాట్లాడుతూ పీవీకే గని నీ రక్షించుకోవడం లో అద్భుతమైన తెగువ చూపెట్టిన కార్మికులకు యూనియన్ తరుపున అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ కిషోర్, వెంటిలేషన్ ఆఫీసర్ శ్రీకాంత్, ఏరియా ఏఐటీయూసీ యూనియన్ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జున్ రావు, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య, ట్రెజరర్ సందబోయిన శ్రీనివాస్, పిట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్. నాగేశ్వరరావు, వీకే వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్, ఏరియా ట్రేడ్స్ మెన్ గౌరవ అధ్యక్షులు సాంబమూర్తి, పీవీకే అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ పవన్, ఏరియా టెక్నీషియన్ ఇన్‌చార్జి కే. రమేష్, బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు బి. రమేష్, కార్యవర్గ సభ్యులు, ఈ వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ గోనె రామకృష్ణ, అనిల్, కుమార్ రావు, సేఫ్టీ కమిటీ సభ్యులు కే. రామచందర్, క్రాంతి, ధర్మారావు, తరాల బాబురావు, ఆకుల సాయి, మహేష్, మునవర్, సుమన్, భాస్కర్, హరీష్, రాయలింగు, కుమార కృష్ణ, ఎస్. రమేష్, దాసరి శ్రీను, వెంకట్, లక్ష్మణ్, రామ్ చందర్, ఎన్. శంకర్ తో పాటు పలువురు సానుభూతిపరులు పాల్గొన్నారు.

# పరిశోధన ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడమే లక్ష్యం

## -' ఆరోగ్యంలో లింగాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం'పై వర్క్‌షాప్

## - పాల్గొన్న డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్



కొత్తగూడెం, జూన్ 11 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెంలో జరిగిన వర్క్‌షాప్"ఉత్తర తెలంగాణలోని గిరిజన జిల్లాల్లో భాగస్వామ్య కార్యాచరణ పరిశోధన ద్వారా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం" అనే ప్రాజెక్ట్‌లో భాగంగా కొత్తగూడెంలో ఆరోగ్యంలో లింగాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంపై వర్క్‌షాప్ నిర్వహించబడింది. ముఖ్యంగా గిరిజన మరియు వెనుకబడిన ప్రాంతాలలో ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలలో లింగసున్నితమైన దృక్పథాలను పొందుపరచడం ద్వారా ఆరోగ్య సంరక్షణ సిబ్బంది సామర్థ్యాన్ని పెంచడం ఈ చొరవ లక్ష్యం అని డీఎంహెచ్‌వో భాస్కర్ నాయక్ అన్నారు. ఈ వర్క్‌షాప్‌ను ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టీఐఎస్ఎస్) ప్రొఫెసర్ ప్రొఫెసర్ డాక్టర్ శివకామి ముత్తుసామి, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వరలక్ష్మి నిర్వహించారు. ఆకర్షణీయమైన, భాగస్వామ్య ఆకృతి ద్వారా, సెషన్‌లు లింగం, లింగాన్ని అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్యం యొక్క సామాజిక నిర్ణయాధికారిగా లింగం, సంరక్షణ డెలివరీలో అపస్మారక పక్షపాతం మరియు క్లినికల్ మరియు కమ్యూనిటీ సెట్టింగ్‌లలో లింగ నిబంధనల పాత్ర వంటి కీలక అంశాలను అన్వేషించాయి. క్లినికల్ ప్రాక్టీస్‌లో లింగప్రతిస్పందించే కమ్యూనికేషన్ వ్యూహాలను అభివృద్ధి చేయడంపై బలమైన ప్రాధాన్యత ఇవ్వబడిందనార్నరు. ఆటలు, చర్చలు, చిన్న సమూహ కార్యకలాపాలు మరియు "పవర్ వాక్" వంటి వ్యాయామాలతో సహా వివిధ ఇంటరాక్టివ్ పద్ధతులలో పాల్గొనేవారు పాల్గొన్నారు, ఇది సామాజిక స్థానం ఆరోగ్యం మరియు ఆరోగ్య ఫలితాలను ఎలా ప్రభావితం చేస్తుందో వివరించడానికి సహాయపడింది. ఈ వర్క్‌షాప్ ఆరోగ్య సంరక్షణ నిపుణులలో సమ్మిళిత మరియు సమానమైన పద్ధతుల ఆవశ్యకతపై లోతైన ప్రతిబింబాన్ని పెంపొందించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ పాల్గొన్న వారిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇంత అర్థవంతమైన, ప్రభావవంతమైన సెషన్‌ను అందించినందుకు ఫెసిలిటేటర్లను ప్రశంసించారు. ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో లింగ అవగాహనను సమగ్ర పరచడం యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు. ఈ వర్క్‌షాప్ డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య, వెల్నెస్ కేంద్రాలు నుండి వైద్య అధికారులు, కొత్తగూడెంలోని ప్రభుత్వ వైద్య కళాశాల, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ నుండి వైద్యులు, స్వదేశీ అభివృద్ధి సంస్థ ఐడీవో వైద్య బృందం సభ్యులతో సహా విభిన్నమైన పాల్గొనేవారి సమూహాన్ని ఒకచోట చేర్చింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కృష్ణారెడ్డి, డాక్టర్ శ్రీకాంత్ కలస్కర్ టెక్నికల్ హెడ్, చంద్రన్ (టెక్నికల్ స్పెషలిస్ట్). సుష్మ (టెక్నికల్ స్పెషలిస్ట్), జి. విజయ్ (సీనియర్ రీసెర్చ్ అసోసియేట్) తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అధికారులకు సన్మానాలు



కొత్తగూడెం, జూన్ 11 - ప్రభాతవార్త:

డిజిఎం (పర్సనల్) వెల్ఫేర్ భాధ్యతలు స్వీకరించిన కేసా నారాయణ రావు, డిజిఎం(పర్సనల్) సిపిఆర్ఎంఎస్ భాధ్యతలు స్వీకరించిన బి.శివకేశవ రావులను ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. సింగరేణి కంపెనీ వ్యాప్తంగా వివిధ ఏరియాలలో వివిధ హోదాలలో పనిచేసి, డిజిఎం పర్సనల్ (వెల్ఫేర్) గా నియమితులైన కేసా నారాయణ రావు బుధవారం రోజున పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేట్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు. తరువాత వెల్ఫేర్ విభాగంలో జరిగే కార్యక్రమాలపై డివైపిఎంలు, సిబ్బంది లతో సమీక్ష జరిపారు. అదే విధముగా కొత్తగూడెం ఏరియా డిజిఎం(పర్సనల్)గా పనిచేస్తూ కార్పొరేట్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సిపిఆర్ఎంఎస్ సెల్‌కు బదిలీపై వచ్చిన బి.శివ కేశవరావు పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు, సిపిఆర్ఎంఎస్ సెల్ సిబ్బంది వారికి స్వాగతం పలికారు. అదే విధంగా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ నందు ఏజిఎం(పర్సనల్) గా పనిచేస్తు కార్పొరేట్ పిఎం వింగ్ కు బదిలీ అయిన ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్‌కు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, కార్పొరేట్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారులు ఘనంగా సన్మానించి, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కు వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం పిఎం వింగ్ నందు పదవీ భాద్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమాలలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు కే.శివ కుమార్, జి.కే.కిరణ్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# రైతుబజార్ స్థలాన్ని తనిఖీ చేసిన ఎస్అండ్‌పీసీ అధికారులు


కొత్తగూడెం, జూన్ 11 - ప్రభాతవార్త:



కొత్తగూడెం రైతు బజార్ సింగరేణి స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను అడ్డుకొన్న సింగరేణి అధికారులుకొత్తగూడెం కార్పొరేట్ పరిధిలోని రైతు బజార్ ఏరియాలో సింగరేణి స్థలంలో అనుమతి లేకుండా వ్యాపారస్తులు కూరగాయల దుకాణాల కోసం అక్రమం గా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా జేసీబీ తో త్రవ్వకాలు మొదలుపెట్టగా ఎస్టేట్ మరియు సెక్యూరిటీ సిబ్బంధి అడ్డుకొన్నారు. ఈ సంధర్భంగా ఎస్టేట్ అధికారులు మరియు సెక్యూరిటీ సిబ్బంధి సంబంచిత కూరగాయల వ్యాపారస్తులతో సింగరేణి స్థలములలో ఎస్టేట్ అధికారుల అనుమతి తీసుకున్న తర్వాత మాత్రమే నిర్మాణ పనులు మొదలు పెట్టాలని, అలా కాకుండా ఎవరైనా అక్రమ నిర్మాణాలు కట్టినచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదే విధముగా అట్టి నిర్మాణాలను కూడా కూల్చివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్స్ అధికారులు మోహన్ రావు, సర్వేశ్, శ్రీనివాస్, భువనేశ్వరి, ఎస్ పిసి జూనియర్ ఇన్స్పెక్టర్ నారాయణరెడ్డి, జమేదార్ భాస్కర్ రెడ్డి, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న రుద్రంపూర్ హైస్కూల్

రుద్రంపూర్, జూన్ 11 - ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ రుద్రంపూర్ ఉన్నత పాఠశాల ఉత్తమ ఫలితాలను సాధిస్తుంది నాణ్యమైన విద్య, విద్యార్థి యొక్క సమగ్ర అభివృద్ధి ఈ పాఠశాల యొక్క విషయం, అనుభవద్యులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల తో విద్యాబోధన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ బోధన ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ కొరకై ఎనిమిదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుంది ప్రయోగశాలలో ప్రయోగాలు మాత్రమే కాకుండా క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థులలో జ్ఞానాన్ని పరిశీలన నైపుణ్యాలను పెంపొందించడం అంతేకాకుండా, కో కర్క్యులర్ యాక్టివిటీస్ కూడా నిర్వహిస్తుంది జిల్లా రాష్ట్రస్థాయిలో సైన్స్ ఫెయిర్లలో పాల్గొనడం బహుమతులు సాధించడం వీరు ప్రత్యేకత ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ విద్యార్థులకు స్కాలర్షిప్ ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యాబోధన ప్రత్యేకత, రెండు చేతుల ఉచిత యూనిఫామ్ ఉచిత పాఠ్య పుస్తకములు నోటి పుస్తకాలు అందజేయడం సన్నబియ్యంతో వారికి మూడుసార్లు, గుడ్లతో, నాణ్యమైన మధ్యన భోజనం విద్యార్థులకు అందచేయ్యడం జరుగుతుంది ప్రతి నెల మూడో శనివారం తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు తెలియజేయడం అంతేకాకుండా శారీరిక మానసిక ఆరోగ్యం కొరకు, క్రీడలు, యోగ తరగతులు నిర్వహించడం ఈ పాఠశాల ప్రత్యేకతలు.

# సిపిఐ పాల్వంచ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

పాల్వంచ, జూన్ 11 - ప్రభాతవార్త:

సీపీఐమండల కార్యదర్శిగా తిరిగి ఎన్నికైన వీసంశెట్టి పూర్ణచంద్రరావు.సహాయ కార్యదర్శిగా తిరిగి ఎన్నికైన గుండాల నాగరాజు.91మందితో నూతన మండల సమితి ఏర్పాటు.పాల్వంచ: సిపిఐ పాల్వంచ మండల నూతన కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల పరిధిలోని పాండురంగాపురం లో జరిగిన సిపిఐ పాల్వంచ మండల 19వ మహాసభ జరిగింది వివిధ సమస్యలుపై చర్చించి డిమాండ్ల సాధనకు తీర్మానాలు చేశారు. అనంతరం నూతనంగా 91మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శిగా గుండాల నాగరాజు లు తిరిగి ఎన్నిక అయ్యారు వారితో పాటు 39 మందితో కార్యవర్గం, 91 మందితో కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





# భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి ఏర్పాటు

చంద్రుగొండ ప్రభాతవార్త :

భూసమస్యలు పరిష్కారం కోసమే ప్రభుత్వం భూభారతి తీసుకొచ్చిందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అన్నారు. బుధవారం చంద్రుగొండ మండలం లోని తిప్పనపల్లి, వెంకటయ్య తండా, గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సు లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని తహసిల్దార్ బి సంధ్యారాణి అడిగారు. ఇప్పటివరకు 3,180 దరఖాస్తులు వచ్చాయన్నారు. దరఖాస్తుల స్వీకరణ విధానాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. 14 గ్రామపంచాయతీలో 3,180 దరఖాస్తులు వచ్చినట్లుగా డిప్యూటీ తహసిల్దార్ ఎల్ ప్రసన్న చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# పీవీకే 5 ఇంక్లైన్‌లో ఐ ఎన్ టీ యు సి గేట్ మీటింగ్

రుద్రంపూర్, జూన్ 11 - ప్రభాతవార్త:

పీవీకే 5 ఇంక్లైన్ నందు ఐ ఎన్ టీ యు సి పిట్ సెక్రటరీ చిలక రాజయ్య అధ్యక్షతన కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ గని ఆవరణలో జరిగినది. ఈ గేట్ మీటింగ్ కు ముఖ్య అతిధులుగా ఐ ఎన్ టీ యు సి సెంట్రల్ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, రీజినల్ జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ హాజరైనారు. ఈ సమావేశం లో వక్తలు మాట్లాడుతూ కార్మికులు ఆశీర్వదించి ఐ ఎన్ టీ యు సి నీ ఆరు ఏరియాలలో గెలిపించడం జరిగినది. ప్రాతినిధ్య సంఘంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ తెలంగాణ ప్రభుత్వం సహాయ సహకారంతో అనేక కార్మిక హక్కులను సాధించడం జరిగినది.కార్మికునికి ఏ సమస్య వచ్చిన ఐ ఎన్ టీ యు సి యూనియన్ అందుబాటులో ఉంటుందని కార్మికులకు తెలిపినారు. కేజీఎం ఏరియా లో కార్మికునికి ఏ సమస్య వచ్చిన ఆ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఐ ఎన్ టీ యు సి యూనియన్ పనిచేస్తుందని తెలిపినారు. కేజీఎం ఏరియా లో వున్న ఖాళీగా వెంటనే భర్తీ చేయాలనీ యాజమాన్యాన్ని కోరినారు. అదేవిధంగా అబ్సెంటిజం కౌన్సిలింగ్ కు హాజరైన వివిధ రకాల తీవ్ర వ్యాధులతో బాధపడుతున్న అనేక మంది కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. వారి అందరిని మెడికల్ బోర్డు కు రెఫర్ చేసి అన్ఫిట్ అయేవిధంగా యాజమాన్యం చొరవ చూపాలని కోరినారు. కార్మికుల సొంత ఇంటి కల, 20 లక్షల వడ్డీలేని ఋణం, లాంటి అనేక సమస్యలు పెండింగ్ లో వున్నాయి. వీటిని పరిష్కరించే భాధ్యత గుర్తింపు సంఘం ఏ ఐ టీ యు సి యూనియన్ దే అని కార్మికులకు గుర్తుచేసినారు. స్వతంత్రం పూర్వం ఐ ఎన్ టీ యు సి జాతీయ యూనియన్ ను ఈ దేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రు చేతుల మీదుగా స్థాపించడం జరిగినది. ఐ ఎన్ టీ యు సి జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డి గారి నాయకత్వంలో, సెక్రటరీ జనరల్ జానక్ ప్రసాద్ ఆధ్వర్యంలో అనేక సింగరేణి కార్మిక హక్కులను సాధించిన చరిత్ర ఐ ఎన్ టీ యు సి యూనియన్ దని మనవి చేసినారు. డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వరావు, బ్రాంచ్ సెక్రటరీ లు సైమన్,మెంగన అశోక్, సెంట్రల్ కమిటీ సభ్యులు సకినాల సమ్మయ్య, పోశం శ్రీను, మల్లారపు కొమరయ్య, ఏరియా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ కె గౌస్,కల్వల శ్రీనివాస్,గోపు కుమార్,సత్తార్ పాషా,వై శంకర్, వల్లాల సాంబమూర్తి, రామస్వామి, కొమ్ము సాంబయ్య,సాయి ప్రసాద్, శివ క్రిష్ణ, సీతారాం, ఘన్ శ్యామ్, వీరన్న,నవీన్, ఎన్ వెంకటేశ్వరావు, ప్రశాంత్, వినయ్, జె రవి, చిరంజీవి, మధుసూదన్, రమాకాంత్, కృష్ణమూర్తి, ప్రభాకర్,బాలు, ఎన్ శంకర్, హరియా, రామ్మోహరావు,అరుణ్, రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులనే అవమానిస్తారా!

### - రేవంత్ రెడ్డిమీరు చేసిన అక్రమాలకు మూల్యం చెల్లించక తప్పదు.!

### - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు

కొత్తగూడెం టౌన్, జూన్ 11 - ప్రభాతవార్త:

చావు అంచులు దాకా వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొచ్చిన కేసీఆర్ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాలకు కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు లెక్కలు అడగడం ఏమిటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు ప్రశ్నించారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనేక అవినీతి అక్రమాలను ఎండగట్టారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అనంతరం చెరువులు ఆక్రమణ పేరుతో అనేకమంది పేదల ఇళ్లను కూల్చారని తీవ్రంగా మండిపడ్డారు. అయితే వాటన్నిటికీ త్వరలోనే లెక్కలు చెప్పాల్సి వస్తుందని అందుకు కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండాలని సూచించారు. 14 ఏళ్ల పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్లపాటు కొనసాగిన పాలనలో రాష్ట్రాన్ని అనేక రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, అలాంటి కెసిఆర్ కు కాంగ్రెస్ నాయకులు తప్పుడు వ్యవహారాలతో ఇబ్బందులు గురి చేయటం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నప్పటికీ ఏలాంటి అభివృద్ధి చేయలేని దుస్థితిలో కొనసాగుతున్నారని ఆరోపించారు. పేదల ఇళ్లను కూల్చివేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. రెండు మూడేళ్ల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం కుప్పకూలిక తప్పదని, అనంతరం బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ నాయకులందరూ జైలు జీవితం గడపక తప్పదని ఎద్దేవా చేశారు.




# భూ భారతి తో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం...

### - రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ, జూన్ 11 - ప్రభాతవార్త:



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా చేపట్టిన భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని పునుకుల పంచాయితీ కార్యాలయంలో బుధవారం జరిగిన రెవెన్యూ సదస్సు లో కొత్వాల పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. భూభారతి చట్టం ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో ధరణి యాప్‌తో రైతుల భూ సమస్యలు పేరుకు పోయాయని, దాని పరిష్కారానికే భూభారతి ఏర్పడిందన్నారు. రైతులు తమ భూ సమస్యలను రైతు సదస్సులలో అధికారులకు వివరించాలన్నారు. ఈనెల 20 తేది వరకు నిర్వించే రైతు సదస్సులను రైతులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ ఎం.వెంకటేశ్వర్లు, రూరల్ ఆర్ఐ సిహెచ్ నలిన్ కుమార్, సర్వేయర్ గౌతం, శ్రావణ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము ఉండేటి శాంతి వర్ధన్, అలెక్స్ తదుతూరి తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచ పట్టణంలో నీ హోటల్స్ లో సివిల్ సప్లై అధికారుల దాడులు

### - వంద డొమెస్టిక్ సిలిండర్లు స్వాధీనం



పాల్వంచ, జూన్ 11 - ప్రభాతవార్త:

పాల్వంచలో సివిల్ సప్లై అధికారులు పలు హోటళ్లపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గృహ అవసరాల కోసం కేటాయించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించి, సుమారు 100 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు.పేద, మధ్యతరగతి ప్రజలకు అందించే సబ్సిడీ గ్యాస్‌ను కొందరు వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా బ్లాక్‌లో కొనుగోలు చేసి తమ వ్యాపారాలకు వాడుకుంటున్నారు. పట్టణంలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, టీ కొట్లు, బిర్యానీ హోటళ్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగం అధికంగా ఉందని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో డొమెస్టిక్ గ్యాస్‌ను వ్యాపార అవసరాలకు వినియోగిస్తున్న వ్యాపారస్తులపై 6ఎ కేసు నమోదు చేశారు. సివిల్ సప్లై డీటీ శ్రీనివాసరావు ఈ దాడులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.

# దేశంలో కమ్యూనిస్టుల వల్లనే హక్కులు వచ్చాయి

## - సిపిఐ బోనకల్ మండల 17వ మహాసభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు






**బోనకల్, ప్రభాతవార్త :**

భారతదేశంలో స్వాతంత్రానికి ముందు స్వాతంత్రం తరువాత కార్మికులకు, కర్షకులకు ప్రజలకు హక్కులు సాధించి పెట్టడంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తో పాటు ఇతర కమ్యూనిస్టు పార్టీలు కీలకపాత్ర పోషించాయని సిపిఐ జాతీయ సమితి భాగం హేమంతరావు కొనియాడారు. సిపిఐ బోనకల్ మండల మహాసభ అమరజీవి జక్కా నాగభూషణం ప్రాంగణం ముష్టికుంట్ల గ్రామంలో ఆకిన పవన్, ఏలూరి రమేష్ ల అధ్యక్షతన జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచకంగా ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని బత్తినేని నీరజ ఆవిష్కరించారు. అమరవీరుల స్మారక స్థూపానికి పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి లు నివాళులర్పించారు. అనంతరం భాగం హేమంతరావు మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ లేదా కమ్యూనిస్టు పార్టీలు దేశానికి ఏం చేశాయని కొంతమంది అవివేకులు కళ్ళున్నా చూడలేని కబోదులు మాట్లాడుతున్నారని ప్రస్తుత యువతకు కూడా కమ్యూనిస్టు పార్టీ తెలియజెప్పాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్రం అనంతరం కూడా ప్రజల కార్మిక కర్షక హక్కుల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ తో పాటు ఇతర కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోరాటం చేయటం వల్లనే దేశంలో జమీందారులు జాగీర్దారుల పటేల్ పట్వారి ల వ్యవస్థలు రద్దయ్య అన్నారు. ఆ వ్యవస్థలో రద్దవటం కారణంగా ఎంతోమంది భూమిలేని కౌలు రైతులకు భూమి లభించింది అన్నారు. కార్మికులందరూ కమ్యూనిస్టు పార్టీల అందరితో ముఖ్యంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో చెప్పిన పోరాటాల ఫలితంగా 44 కార్మిక హక్కు చట్టాలను సాధించుకున్నాయన్నారు. స్వాతంత్రం అనంతరం కూడా ఇన్ని సంవత్సరాల పాటు దేశంలో రాచరిక వ్యవస్థ నడిచిందనటానికి నాటి నిజాం రాజును అప్పటి కేంద్ర ప్రభుత్వం రాజ్ ప్రముఖ్ గా నియమించటమేనన్నారు. అటువంటి రూపుమాపటానికి సిపిఐ చేసిన పోరాటం అజరామరం అన్నారు. దేశ స్వాతంత్రం తో పాటు దేశంలోని ప్రజల హక్కులను ఆస్తులను పరిరక్షించడానికి సిపిఐ చేసిన పోరాటం నేటి యువత తప్పక తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు. తోట రామాంజనేయులు. ఏనుగు వెంకటేశ్వరరావు.బెజవాడ రవిబాబు. జిల్లా సమితి సభ్యులు ఏనుగు గాంధీ. తూము రోషన్ కుమార్. ఏఐవైఎఫ్.జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్. మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు. సహాయ కార్యదర్శి జక్కుల రామారావు. ముష్టికుంట్ల గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




# క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలి

## - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని

**బోనకల్, ప్రభాతవార్త :**



క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్వహించడం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శనావు అన్నారు. మండలంలోని చిరునోముల గ్రామంలో ఆ పార్టీ రాజకీయ శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతంతో సీపీఎం పని చేస్తుందన్నారు. సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ బలమైనదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి సీతారామ ప్రాజెక్టు నిధులు ఎందుకు మంజూరు చేయలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగుల డిమాండ్ల సందర్భం రంగా తనను కోసిన డబ్బులు లేవని చెప్పడం దారుణంగా ఉందన్నారు రాజకీలు: గతంగా తరగతుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రములో గోపాలావు. ఐదు మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అరికట్టాలి - పంటల భీమా సౌకర్యం కల్పించాలి

## - తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి

**బోనకల్, ప్రభాతవార్త :**



వ్యవసాయ సీజన్ ప్రారంభం కావటంతో గ్రామాలలోకి నకిలీ విత్తనాలు వస్తున్నాయని వాటిని వెంటనే అరికట్టాలని, అదేవిధంగా పంటల భీమా సౌకర్యం కల్పించాలని తెలంగాణ రైతు సంఘం మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల తహసిల్దార్ మద్దెల రమాదేవికి తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం వివిధ రకాల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రెండు లక్షల రూపాయల లోపు రుణాలు మాఫీ చేశామని ప్రకటించిందని కానీ ఇది ఎక్కడ పూర్తిస్థాయిలో అమలు జరగలేదని, మిగిలిన వారందరికీ రెండు లక్షల రూపాయల లోపు మొత్తాన్ని వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేటి వరకు రైతు భరోసా ఇవ్వలేదన్నారు. వెంటనే రైతు భరోసా రైతులకు వేయాలని కోరారు. కొంతమంది ఇప్పటికే గ్రామాలలోకి నకిలీ మిర్చి విత్తనాలతో రంగ ప్రవేశం చేశారని వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఆ నకిలీ విత్తనాలను అరికట్టాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా గతంలో రైతులకు వ్యవసాయ సబ్సిడీపై విత్తనాలను, పరికరాలను అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఆ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలను పూర్తిస్థాయిలో ప్రభుత్వమే సబ్సిడీపై అందించాలని కోరారు. నైరుతి రుతుపవనాలు ప్రవేశంతో కురిసిన వర్షాల వలన రైతుల అనేకమంది పత్తి విత్తనాలు నాటారని, కానీ పత్తి విత్తనాలు నాటిన మరుసటి రోజు నుంచే వర్షాలు బంద్ కావడంతో అనేక గ్రామాల్లో పత్తి విత్తనాలు మొలకెత్తకపోవడంతో రైతులు ఎకరానికి రూ.9,000 రూపాయల వరకు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వినతి పత్రం అనంతరం తహసిల్దార్ రమాదేవి స్పందిస్తూ సమస్యను జిల్లా అధికారులకు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి తుళ్లూరు రమేష్ మండల అధ్యక్షుడు కొమ్మినేని నాగేశ్వరరావు రైతు సంఘం నాయకులు దొండపాటి సత్యనారాయణ, బొప్పాల రమేష్, గంగుల పాపారావు, గంగసాని ప్రసాద్, చలమల హరి కిషన్ రావు, పారుపల్లి పూర్ణచంద్రరావు, యడ్లపల్లి రామారావు, మందడపు రామారావు, యేసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు

## - విక్రయ దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ విజయ్ చంద్ర

**మధిర జూన్ 11 ప్రభాతవార్త :**



నకిలీ విత్తనాలను నిషేధిత కంపెనీల విత్తనాలను లూజ్ గా విక్రయాలను చేస్తే కఠిన చర్యలు తప్పవని మధిర వ్యవసాయ శాఖ ఏడిఏ విజయచంద్ర తెలిపారు. బుధవారం మధిర మండలంలోని విత్తన దుకాణాల్ని ఆయన తనిఖీ చేశారు.విత్తన దుకాణాలు సంబంధించి స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్ వాయిస్, జీవోటీలను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలి, తప్పనిసరిగా రైతులందరితో బిల్ బుక్ లో సంతకం తీసుకోవాలి అని సూచించారు. విత్తనాలు కొన్న రైతులందరూ తప్పనిసరిగా బిల్ తీసుకొని వారి వద్ద సీజన్ ముగిసే వరకు ఉంచుకోవాలని కోరారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాల కొనుగోలు చేయాలని, ఎవరైనా లూస్ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వ్యవసాయ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. బీటీ త్రీ విత్తనాలు వాడకం నిషేధించడం జరిగిందని, అటువంటి విత్తనాలు ఎవరైనా వాడుతున్న అమ్ముతున్న అటువంటి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ఏవో సాయి దీక్షిత్ పాల్గొన్నారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్‌తో దేశం బలోపేతం

**మధిర జూన్ 11 ప్రభాతవార్త :**

దేశవ్యాప్తంగా ఒకే ఎన్నికల విధానం ద్వారా నే ప్రజాస్వామ్యానికి ప్రజలకు మేలు జరుగుతుందని వన్ నేషన్ వన్ ఎలక్షన్ నియోజకవర్గం కన్వీనర్ చాట్ల స్వర్ణ కుమారి అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో బీజేపి పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో కలిసి నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని అమలు చేసే కార్యక్రమం చేపట్టిందని దీనికి అన్ని వర్గాల రాజకీయాలకతీతంగా మద్దతు తెలుపాల్సిన అవసరం ఉన్నదని ఆమె అన్నారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై అవగాహన కార్యక్రమాలు మధిర నియోజకవర్గ లో అన్నీ మండలాలలో కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ప్రజల సంపద దుర్వినియోగం కాకుండ, అధికారుల సమయం వృధాకాకుండా, దేశ ఆర్థికంగా బలపడటం, పరిపాలన పై దృష్టి, వంటి ఇంకా అనేక విధాలుగా భావితరాల భవిష్యత్ కోసం వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఆవశ్యకం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు,జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు, శివరాజు సుమంత్, కుంచం కృష్ణారావు, జిల్లా నాయకులు పాపట్ల రమేష్, బి. రామకృష్ణ, దోర్నాల రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# నేడు మోగనున్న బడిగంట



- పండుగ వాతావరణంలో పాఠశాలలు పున ప్రారంభం- రెండు నెలలు విద్యా ప్రవేశ్‌పరీక్షల షెడ్యూల్ ప్రకటన
- 7 కు పెంచిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు - నెలలో మూడవ శనివారం నో బ్యాగ్ డే
- యోగ, పఠనం అమలు - నేడు పాఠశాలలు పున ప్రారంభం

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త

వేసవి సెలవులు ముగిసాయి. 50 రోజుల పాటు ఆటపాటల్లో మునిగితేలిన విద్యార్థులు ఇక ఆటపాటలకు సెలవు ఇచ్చి నేటి నుండి బడిబాట పట్టనున్నారు. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు పాఠశాలలకు వేసవి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. నేడు పాఠశాలలు పున ప్రారంభం కానున్నాయి. ఇక విద్యార్థులంతా బడికి వెళ్ళేందుకు సిద్ధమవుతున్నారు. వేసవి సెలవుల్లో బంధువుల ఇళ్లకు, పలు ప్రాంతాలకు వెళ్లిన విద్యార్థులు స్వగ్రామాలకు చేరుకున్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు అన్ని సిద్ధం చేసుకున్నారు. ఈనెల 6న బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 19 వరకు బడిబాట జరుగుతుంది. రోజుకో కార్యక్రమాన్ని బడిబాటలో గ్రామాల్లో ఉపాధ్యాయులు నిర్వహిస్తూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకుంటున్నారు. నేడు పండుగ వాతావరణంలో పాఠశాలలను పునః ప్రారంభిస్తారు. ఈ మేరకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాలల పరిసరాలను శుభ్రం చేసి మామిడి తోరణాలతో అలంకరించి పున ప్రారంభం చేయనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. నేడు విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలతో పాటు ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ అందజేయనున్నారు. ప్రతి సంవత్సరం పుస్తకాలు, యూనిఫామ్ అందించడంలో జాప్యం జరుగుతుండడంతో ఈసారి పాఠశాలలో పునప్రారంభం రోజున అందించేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు. మధ్యాహ్న భోజనాన్ని నేటి నుండి ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీల మహిళలకు సమావేశాలు నిర్వహించి మండల స్థాయిలో విద్యాశాఖ అధికారులు సూచనలు చేశారు. ఆయా పాఠశాలల్లో



నేడు పండుగ వాతావరణంలో బడిబాటను నిర్వహించి విద్యార్థులకు పుస్తకాలను, యూనిఫామ్ పంపిణీ చేయనున్నారు.

వీరందరికీ యూనిఫామ్ కుట్టించి సిద్ధంగా ఉంచారు. పాఠ్యపుస్తకాలు కూడా అందజేయనున్నారు. మహిళా సంఘాలతో యూనిఫామ్ కుట్టించి సిద్ధంగా ఉంచారు. ఒక జత యూనిఫామ్ కుట్టినందుకు ప్రభుత్వము 75 రూపాయలు చెల్లిస్తుంది. వేసవి సెలవులకు ముందే యూనిఫామ్ కుట్టడం ప్రారంభించి పాఠశాలల పున ప్రారంభం నాటికి పంపిణీకి సిద్ధం చేశారు. ఇది ఇలా ఉండగా 2025, 26 విద్యా సంవత్సరానికి ప్రభుత్వము అకాడమిక్ క్యాలెండర్ ను కూడా విడుదల చేసింది. ప్రతిరోజు ప్రార్థన సమయంలో లేదా పూర్తి అయిన తర్వాత తరగతి గదిలో ఐదు నిమిషాలు విద్యార్థులు యోగా చేయాలి. అరగంట సేపు విద్యార్థులతో కథలు లేదా పత్రికలు చదివించాలి. ప్రతినెల మూడవ శనివారం నో బ్యాగ్ డే అమలు చేయాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ విద్యా సంవత్సరం 230 రోజులు తరగతులు నిర్వహించాలని క్యాలెండర్లో పేర్కొన్నారు. పదవ తరగతి సిలబస్ జనవరి 10 నాటికి పూర్తి చేయాలి. ప్రథమ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఫిబ్రవరి 28 నాటికి సిలబస్ పూర్తి చేయాలి. పాఠశాలలకు చివరి పని దినం 2026 ఏప్రిల్ 23 గా నిర్ణయించారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం(సీసీఈ) విధానం కూడా అమల్లో ఉంటుంది. పదవ తరగతి విద్యార్థులకు ప్రాజెక్టులు గతంలో మాదిరిగానే ఉంటాయి. కాకపోతే మార్కులను పరిగణలోకి తీసుకోరు. ఈనెల 12 నుంచి ఆగస్టు 28 వరకు 60 రోజులపాటు విద్యాప్రవేశ్ అమలు చేస్తారు. పాఠశాలకు సిద్ధమయ్యేలా ప్రాథమిక అంశాలు నేర్పుతారు. రెండో తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఈనెల 12 నుంచి 30 వరకు బ్రిడ్జి కోర్సు అమలు చేస్తారు. పదవ తరగతిలో అంతర్గత మార్కులు ఉండవని ప్రభుత్వము ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఎఫ్ ఎ పరీక్షలను నాలుగు నుంచి రెండుకు తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. ఎఫ్ ఏ పరీక్షలు తగ్గించకుండా యధా ప్రకారము కొనసాగించేందుకు ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. ఇది ఇలా ఉండగా పరీక్షల షెడ్యూల్ ని కూడా విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. ఎఫ్ ఏ 1 జూలై 31 నాటికి, ఎఫ్ ఏ 2 సెప్టెంబర్ 30 నాటికి, ఎస్ఏ 1 అక్టోబర్ 24 నుంచి 31 వరకు నిర్వహించాలి. ఎఫ్ ఎ 3, డిసెంబర్ 23 నాటికి, ఎఫ్ ఏ ఫోర్ 2026 ఫిబ్రవరి 7 నాటికి పదవ తరగతికి 28వ తేదీ నాటికి పూర్తి చేయాలి. ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి వరకు ఎస్ ఏ 2 ఏప్రిల్ 10 నుంచి 18 వరకు నిర్వహించాలి. పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేసి పదవతరగతి వార్షిక పరీక్షలు 2026 మార్చ్ లో నిర్వహించాలి. పండగ సెలవులు కూడా ప్రకటిస్తూ క్యాలెండర్ ని విడుదల చేశారు. సెప్టెంబర్ 21వ తేదీ నుంచి అక్టోబర్ 3 వరకు 13 రోజులపాటు దసరా సెలవులు ఇస్తారు. డిసెంబర్ 23 నుంచి 27 వరకు ఐదు రోజులపాటు క్రిస్మస్ సెలవులు ప్రకటించారు. జనవరి 11 నుంచి 15 వరకు ఐదు రోజులు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. కాగా గత సంవత్సరం ఆరు కాంప్లెక్స్ స్కూల్స్ సమావేశాలు ఉండగా ఈ సంవత్సరం ఏడు కు పెంచారు. డిసెంబర్, జనవరి నెలలో పాఠశాల వార్షిక దినోత్సవాలు జరపాలి. ఆగస్టు 1,2 వారాల్లో పాఠశాల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించి మండల జిల్లాల స్థాయిలో నిర్వహించి సెప్టెంబర్ నాలుగో వారంలో రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించాలి. 202425 రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన జాతీయస్థాయి ఎగ్జిబిషన్ పోటీలను మండల స్థాయిలో అక్టోబర్లో ప్రారంభించి నవంబర్, డిసెంబర్లో జిల్లా స్థాయి, డిసెంబర్ జనవరిలో రాష్ట్రస్థాయి పోటీలు జరపాలి. సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్ ను జనవరిలో నిర్వహించాలి. 202324 ఇన్స్పైర్ జాతీయ పోటీలను ఆగస్టులో నిర్వహించాలి. 202425 కు సంబంధించి జిల్లాస్థాయి ఇన్స్పైర్ పోటీలను అక్టోబర్, నవంబర్ లో నిర్వహించాలి. రాష్ట్రస్థాయి ప్రాజెక్టు పోటీలను డిసెంబర్లో జరపాలి. అదేవిధంగా విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు బోధనలో నాణ్యత సాంకేతికత పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు వేసవి సెలవుల్లో నిర్వహించారు. విద్యార్థులకు అర్థవంతంగా బోధించేందుకుగాను ఉపాధ్యాయులు నైపుణ్యాభివృద్ధి సాధించేలా వేసవి సెలవుల్లో వృత్యంతర శిక్షణ ఇచ్చారు. జిల్లా, మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు చేపట్టారు. ఈ విద్యా సంవత్సరము అమలు చేయనున్న కృత్రిమ మేధ పాఠాలు అందిపుచ్చుకోవడము విద్యార్థుల ఆదర్శ శాతం పెంపు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించడంతో పాటు ఆకర్షణీయమైన బోధన మెలకువలు నేర్పించేలా శిక్షణ ఇచ్చారు. శిక్షణలో ఉపాధ్యాయుల సందేహాలను నివృత్తి చేశారు. ఏది ఏమైనాప్పటికీ నేడు నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై ప్రభుత్వము ఒకవైపు ఉపాధ్యాయులు మరోవైపు దృష్టి సారించారు.

# హరిత..... సంహారం...

- ఇండస్ట్రియల్ పార్కులో జరిగిన పనులు ఎమ్మెల్యేకు తెలుసా.....
- మొక్కే కదా అనుకుంటే దాంట్లో లక్షలు దాగున్నాయి...
- సమగ్ర విచారణ జరపండి...

సత్తుపల్లి జూన్ 11 ప్రభాతవార్త

మొక్కే కదా అనుకుంటే పొరపాటు ఆ మొక్కల మాటున లక్షలు దాగున్నాయి అనేది గమనించాల్సిన విషయం. ఇండస్ట్రియల్ పార్కు ఆవరణలో కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు పెంచితే పర్యావరణాన్ని పరిరక్షి ంచొచ్చు అనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ మొక్కలకు 15 లక్షల రూపాయలు నిధులు కేటాయించింది. ప్రభుత్వం లక్ష ్యం మంచిదే కానీ ఇక్కడ అందుకు భిన్నంగా ఈ పథకం ను ఇంజనీరు కాంట్రాక్టర్ కుమ్మక్కై లక్షలు మింగేసిన ఉదంతం ఈ ప్రాంతంలో చర్చినియాంకంగా మారింది. ఇన్ని లక్షల రూపాయలు మంజూరైనఈ పథకం కింద ఇక్కడ నెల క్రితం మొక్కలు నాటి నప్పటికే స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందుకు తెలియకపోవటం గమనార్హం. నియోజకవర్గంలో ఏ పథకం మంజూరైనప్పటికీ పనులు మొదలు వేసే సమయంలో గాని , ముందుగాని సంబంధిత శాఖ అధికారి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాల్సి ఉంది కానీ ఇక్కడ అందుకు భిన్నంగా కాంట్రాక్టర్ సంబంధిత ఇంజనీరు, ఏకమై తూతూ మంత్రంగా పనులు కానిచ్చి లక్షల రూపాయలు స్వాహా చేశారని ప్రజాస్వామ్యవాదులు ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. అసలే ఈ బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ 100 కోట్లు ఖర్చు చేసినప్పటికీ ఒక్క పైసా ప్రభుత్వానికి ఆదాయం లేదని, కాంట్రాక్టర్కు ఇంజనీర్ కె ఉపయోగపడింది తప్ప ఏ లక్ష ్యం కోసం అయితే దీన్ని ఏర్పాటు చేశారో ఆ లక్ష ్యం నెరవేరలేదని ప్రజాస్వామ్యవాదులు ప్రజలు ఆరోపిస్తున్నారు. అయినప్పటికీ పర్యావరణం పరిరక్షణ పేరుతోమరల 15 లక్షల రూపాయల మొక్కలు నాటే పేరుతో పనులు చేసి లక్షలు స్వాహా చేశారన్న విషయం మంగళవారం వార్త దిన పత్రికలో ప్రచురించటంతో స్థానిక ఎమ్మెల్యే అనుచరులు తీవ్రస్థాయిలో ఆ శాఖ అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

## మొక్కల పేరుతో ఖర్చు ఇలా...

ఫుడ్ ప్రాసెసింగ్ యంత్రాలు ప్రభావం వల్ల వచ్చేకాలుష్యాన్ని నివారించేందుకు ఇండస్ట్రియల్ పార్కులో దాదాపు రెండు ఎకరాల విస్తీర్ణంలో 1800 మొక్కలు, ఇవి గానుగ, యాప, ముష్టి చెట్లు, ఈటికి రక్షణగా ఎల్ ఆకారంలో ఉన్న భూమిలో సిమెంట్ పోల్స్ దాదాపు 150 పోల్స్, పోలు సుమారు 7



అడుగులు ఎత్తు, అలాగే ఐదు ఇంకుడు గుంటలు, ఒక్కో కుంట ఐదు మీటర్ల వెడల్పు, పొడవు, చొప్పున రెండు మీటర్ల లోతు చొప్పున కుంటలనిర్మించాల్సిందిగా ఇంజనీరింగ్ ఎస్టిమేషన్లో పొందుపరిచారు. ఈ ఎస్టిమేట్లో ప్రకారం 13.50 లక్షల రూపాయలు అయినట్టుగా అధికారులు బిల్లులు చూపిస్తున్నారు. మిగతా లక్షన్నర రూపాయలు మెయింటినెన్స్ కోసం ఉంచినట్లు చెబుతున్నారు. వాస్తవంగా వేసిన మొక్కల్లో సగం పైగా ఎండిపోగా, మొక్కల రక్షణగా చేసిన సిమెంట్ పోల్స్, ముళ్ళ తీగ, ఇంకుడు కుంట పనులు నాణ్యత లోపించినవి గా పనులు తీరుపై విమర్శలు వస్తున్నాయి.

## ఈ పనులకు బయట మార్కెట్లో ఇలా రేట్లు...

ఇంజనీరింగ్ అధికారులు పై ఎస్టిమేట్ లలో ఇచ్చిన పనులకు బయట మార్కెట్లో రేట్లు ఇలా ఉన్నాయి. మొక్కలకు రక్షణగా ఎల్ ఆకారంలో సుమారు 7 అడుగుల ఎత్తువి 150 సిమెంట్ పోల్స్ వేశారు. మార్కెట్లో ఇవి ఒక్కొక్క పోలు 200 రూపాయలు చొప్పున 150 సిమెంట్ పోల్స్ కి 30 వేల రూపాయలు, ఈ పోల్స్ దాదాపు 600 మీటర్ల పొడవునా ఆరు లైన్లతో వేసిన ముళ్ళ తీగ సుమారు 5 క్వింటాళ్ల వరకు పడుతుంది, ఈ లెక్కన ఒరిజినల్ ముళ్ళ తీగ అయితే కింటా 10,000 చొప్పున ఐదు క్వింటాలు గాను 50 వేల రూపాయలు ఖర్చు, ఇంకుడు కుంట ఒక్క గుంట ఖర్చు దాదాపు 20 వేల రూపాయలు వరకు ఖర్చు అలా ఐదుగుంటలకి లక్ష రూపాయలు చొప్పున, మొక్కల విషయంలో గవర్నమెంట్ నర్సరీలో అయితే ఈ మొక్కలు ఉచితంగా వస్తాయి, ప్రైవేటు నర్సరీలైతే ఒక్కో మొక్క పది రూపాయలు చొప్పున 1800 మొక్కలకి 18 వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ఇలా చేసిన పై పనులకు బయట మార్కెట్ రేట్ల ప్రకారం 2,50,000 రూపాయలకే పనులు ముగించవచ్చు, కానీ ఇక్కడ అధికారులు ఎస్టిమేషన్ మాత్రం అదనంగా 10 లక్షలు రికార్డ్ చేసి ఇంజనీరింగ్ అధికారి కాంట్రాక్టర్ మింగేశారు అనేది స్పష్టంగా తేటతెల్లమవుతుంది. లక్షల రూపాయలు ప్రజా సొమ్మును ఇద్దరు వ్యక్తులు మింగేసింది సమగ్ర విచారణ జరిపి వారి నుంచి తిరిగి కక్కించాలని ప్రజాస్వామ్యవాదులు ప్రజలు ప్రభుత్వాన్ని

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

<ins>*ఖమ్మం, జూన్ 11, ప్రభాత వార్త :*</ins>


త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని



తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థికి ఆర్థిక చేయూతనందించిన యస్.బి.ఐ.టి

<ins>*ఖమ్మం విద్యా విభాగం జూన్ 11, ప్రభాత వార్త :*</ins>



ప్రకృతి వైపరీత్యం వల్ల తల్లిదండ్రులను కోల్పోయిన తమ కళాశాల విద్యార్థి షేక్ షరీఫ్ కు ఆర్థికంగా చేయూతను అందించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గత సంవత్సరం ఖమ్మం ను ముంచెత్తిన వరదలలో కూసుమంచి మండలం పాలేరు నాయకనూడెం వద్ద కళాశాల విద్యార్థి షరీఫ్ తల్లిదండ్రులైన షేక్ యాకూబ్ , షేక్ సైదాభీ ఇద్దరూ మృతి చెందటంతో ఒంటరిగా మిగిలిన విద్యార్థి చదువులకు ఇబ్బంది కలగకుండా ఉండేలా నేషనల్ ఇన్సురెన్స్ ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును బుధవారం కళాశాలలో విద్యార్థికి అందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఓదార్చి, కళాశాల యాజమాన్యం ఎల్లపుడూ తోడుగా ఉంటుందని తెలియజేశారు.ఏదైనా ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల వల్ల ప్రమాదవశాత్తు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులకు తమ కళాశాల అండగా ఉంటుందని, ఆర్థంతరంగా విద్యకు ఆటంకం కలగకూడదనే సదుద్దేశంతో ఈ పథకాన్ని అవలంభిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా ధైర్యాన్ని ఇవ్వడానికి ఇటువంటి ఆలోచన చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, డాక్టర్ యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను ప్రోత్సహించి ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించాలి

### - ఎంఈఓ గడ్డం మంజుల

<ins>*కరకగూడెం,ప్రభాత వార్త:*</ins>

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండల స్థాయి ఖిస్వచ్ఛ మిత్రఖిలకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. కోర్సు డైరెక్టర్,ఎంఈఓ మంజుల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని 25 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు,3 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన స్వచ్ఛ మిత్రలకు శిక్షణ ఇచ్చారు.వారి విధులలో భాగంగా పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలు పెంచడం, టాయిలెట్లను పరిశుభ్రంగా నిర్వహించడం వంటి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. అలాగే పాఠశాల ఆవరణలోని ఖాళీ స్థలాలను కిచెన్ గార్డెన్లుగా పెంపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శిక్షణలో తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలల్లో పరిశుభ్రతను ప్రోత్సహించి, విద్యార్థులలో ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లుగా జె. వెంకటేశ్వర్లు, బి. బావ్ సింగ్, కె.సూర్యనారాయణ, ఎంఆర్పీలు జయబాబు, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కోటి రూపాయల వ్యయంతో వీధి వ్యాపారుల మార్కెట్ పనులు ముమ్మరం

### మంత్రి తుమ్మల కృషితో పనులు 70శాతం పూర్తి

### ఈ నెలాఖరులో ప్రారంభం

### హర్షం వ్యక్తం చేసిన వీధి వ్యాపారం

<ins>*ఖమ్మం కార్పొరేషన్ జూన్ 10 ప్రభాతవార్త*</ins>




ఒక ప్రభుత్వ హయాంలో రోడ్లపై వీధి వ్యాపారులు కూరగాయల తోపుడు బండ్లు పెట్టి విక్రయిస్తున్నప్పుడు ట్రాఫిక్ సమస్య ఏర్పడడంతో వారిని ఒక సమయానికి చేసేందుకు పాత బస్టాండ్ వద్ద వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక మార్కెట్ ఏర్పరచడం జరిగింది . వీధి వ్యాపారులు ఎండకు ఎండుతూ వానకి తడుస్తూవచ్చే వర్షానికి కూరగాయలు బురదమయం కావడంతో అట్టి కూరగాయలు అమ్ముడు పోక వీధి వ్యాపారులు నాన్న అవస్థలు పడ్డారు

**మంత్రి తుమ్మల చొరవతో సుమారు కోటి రూపాయలతో పనులు : జగదీష్**



ఖమ్మం పాత బస్టాండు ఎదురుగా సుమారు కోటి రూపాయల వ్యయంతో వీధి వ్యాపారుల మార్కెట్ కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ చూపడం పట్ల 44వ స్థానిక డివిజన్ కాంగ్రెస్ డివిజన్ నాయకులు జగదీష్ వీధి వ్యాపారులు హర్ష వ్యక్తం చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 44 డివిజన్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చారని జగదీష్ ఆశాభావం వ్యక్తం చేశారు. 44 డివిజన్లో ఎండాకాలం వస్తే నీటి ఎద్దడి అధికంగా ఉండేదని మంత్రి తుమ్మల దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించి వెంటనే సుమారు 80 లక్షల వ్యయంతో ప్రత్యేక పైప్లైన్ వేయించి డివిజన్ ప్రజల నీటి ఎద్దడిని తీర్చారని ప్రభాత వార్తకు తెలిపారు .

**మంత్రికి రుణపడి ఉంటాం : . వీధి వ్యాపారి షేక్ జాన్ బి**



గతంలో కొద్దిపాటి వర్షం వచ్చిన కూరగాయలు బురద మయం కావడంతో అమ్ముడు పోయేవి పావని నాన ఇబ్బందులు పడ్డామని ప్రభాత వార్తకు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకుని సుమారు కోటి రూపాయలు కేటాయించడం పట్ల మంత్రికి రుణపడి ఉంటామని తెలిపారు.

**షెడ్డు ఏర్పాటు పట్ల హర్షం : మమత రైతు**

మార్కెట్ ఏర్పాటుతో వీధి వ్యాపారుల మార్కెట్ పోతుందని బాధపడ్డాం మా పట్ల డివిజన్ కాంగ్రెస్ నాయకులు జగదీష్ చొరవ తీసుకొని మంత్రిని ఒప్పించి 72 లక్షల వ్యయంతో 160 షెడ్లు ఏర్పాటుతోపాటు ప్రహరీ గోడ వీధి వ్యాపార టాయిలెట్ నిర్మాణం కోసం మరికొన్ని నిధులు కేటాయించడం పట్ల ఆ వీధి వ్యాపారుల అందరం హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.




## ఆపద మిత్రలకు ప్రత్యేక శిక్షణ

<ins>*ఖమ్మం, జూన్ 11, ప్రభాత వార్త :*</ins>



ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులు ఆర్. మాధిలేటి ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా బయటపడవచ్చు, సిపిఆర్ ఎలా చేయాలి, దాని ప్రాముఖ్యత వంటి అంశాలను పూర్తిస్థాయిలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆపద మిత్రలు, గ్రామీణ అభివృద్ధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కల్తీ విత్తనాలపై వ్యవసాయ సంచాలకులు అవగాహన

<ins>*రఘునాథపాలెం జూన్ 11 ప్రభాతవార్త*</ins>



రఘునాథపాలెం మండలం ఎన్ వి బంజర గ్రామంలో సహాయ వసాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు , మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి రైతులకు కల్తీ విత్తనాలపై అదేవిధంగా ఆయిల్పామ్ పంట పంటల సాగుపై బుధవారం అవగాహన కల్పించారు. రైతులు నానో యూరియా, నానో డీఏపీని వాడటం అలవాటు చేసుకోవాలని, 45 కేజీల యూరియా బ్యాగులు వాడకం తక్కువ చేయాలని రైతులకు సూచించారు..అదేవిధంగా సమృద్ధిగా నీటి వసతి ఉన్నటువంటి రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మల్లాలని దీనివలన రైతులకు అధిక ఆదాయం చేకూరుతుందని ఆయిల్ ఫామ్ లో అంతర పంటలుగా మొదటి మూడు సంవత్సరాలు మిరప పత్తి మొక్కజొన్న వంటి పంటలు సాగు చేయవచ్చని తదుపరి కోకో వక్క వంటి అంతర్ పంటలు సాగు చేయవచ్చని తెలిపారు.మిర్చి నర్సరీలో రైతులు నర్సరీలు నారు కొన్నట్లయితే తప్పనిసరిగా ఆ విత్తనానికి సంబంధించినటువంటి రసీదులు నారు కి సంబంధించిన రసీదులు తప్పకుండా తీసుకొని భద్ర పరుచుకోవాలని రైతులకు సూచించారు .యాసంగి లో విత్తన మొక్కజొన్న సాగు చేసేటటువంటి రైతులు కంపెనీలను మోసాల బారిన పడకుండా ఉండటానికి తప్పనిసరిగా కంపెనీ నుంచి బాండు తీసుకొని విత్తన మొక్కజొన్నని సాగు చేయాలని కోరారు.

## రోడ్డు భద్రతపై అవగాహణ

### - వాహనదారులకు ఎస్సై సూచనలు

<ins>*కరకగూడెం,ప్రభాత వార్త:*</ins>

వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని కరకగూడెం ఎస్సై పీవీఎన్ రావు సూచించారు.ఈ మేరకు ఆయన బుధవారం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని పలు చోట్ల ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించకూడదని సూచించారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని,తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు విలువ ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరదరాకుండా చర్యలు

## - మణుగూరులో కట్టువాగు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :

మణుగూరు పట్టణంలోకి వరదరాకుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే రూ.83.40లక్షల అంచనావ్యయంతో కట్టువాగు, మొట్లవాగు పూడికతీత పనులు ప్రారంభించినట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు పట్టణంలో కట్టువాగు పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పనులు వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు వచ్చే



అవకాశమున్నందున పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, చైతన్య, కూచిపూడిబాబు తదితరులు పాల్గొన్నారు.

# జీపీఎఫ్ ఇప్పించండి

## - పినపాక ఎమ్మెల్యేకు పాయంకు విద్యుత్ ఉద్యోగుల జేఏసీ వినతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :

విద్యుత్‌శాఖలో 1999నుంచి 2004వరకు అపాయింట్‌మెంట్ అయిన విద్యుత్ ఉద్యోగులకు ఈపీఎఫ్ నుంచి జీపీఫ్ ఇప్పించాలని కోరుతూ విద్యుత్‌ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈ జీవన్‌కుమార్, ఏడీఈ ఉమారావు, 327యూనియన్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, 1104 జిల్లా అధ్యక్షులు మోహన్‌రావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

### - జీపీఎఫ్ అమలుచేయాలి...

విద్యుత్ సంస్థలో 1999నుంచి 2004వరకు విధుల్లో చేరిన



ఉద్యోగులందరికీ ఈపీఎఫ్ స్కీం నుంచి జీపీఎఫ్ స్కీంలోకి మార్చాలని కోరుతూ టీజీపీఈ జేఏసీ బీటీపీఎస్ బ్రాంచి నాయకుల ఆధ్వర్యంలో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజీపీఈ జేఏసీ బీటీపీఎస్ కన్వీనర్ ఎస్.శ్రీనివాసరెడ్డి, టీఎస్ పీఈఏ సెక్రెటరీ బి.రవిప్రసాద్, వి.ప్రసాద్, హేమ్లా, కృష్ణ, రాంచందర్, రవికుమార్, వెంకటకృష్ణ, రమణ, వెంకటేశన్, సాయిరాం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :



పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం మణుగూరు జడ్పీ బాలికల హైస్కూలు నందు నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అనుభవం, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య, 6 నుంచి 10వరకు ఇంగ్లీషుమీడియంలో బోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, ప్రతివిద్యార్థికి రెండు జతల యూనిఫాం అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ విద్య, స్మార్ట్‌టీవీ ద్వారా తరగతుల నిర్వహణ వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. మధ్యాహ్నం రుచికరమైన భోజనం, సురక్షితమైన మంచినీటి సౌకర్యంతో పాటు మరెన్నో సౌకర్యాలు రాష్ట్రప్రభుత్వం కల్పిస్తుందన్నారు. తొలుత విద్యార్థులకు స్కూలు యూనిఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు,



తరుణ్‌రెడ్డి, చైతన్య, కూచిపూడిబాబు తదితరులు పాల్గొన్నారు.

### - అత్యంత ప్రతిష్టాత్మకంగా...

మణుగూరు మండలం గాంధీబొమ్మ సెంటర్ జడ్పీ గర్ల్స్ హైస్కూలులో భూభారతి గ్రామరెవెన్యూ సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సదస్సులో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతిగ్రామంలో రెవెన్యూ సదుస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు.

### - ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ...

మణుగూరు మండలం ముత్యాలమ్మనగర్, తోగ్గూడెం గ్రామాల్లో బుధవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి 4దఫాలుగా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు, మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, శివసైదులు, తరుణ్‌రెడ్డి, చైతన్య, కూచిపూడిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట, అంగన్‌వాడిబాట ప్రారంభం

పినపాక ప్రభాత వార్త, జూన్ 11:

మండల కేంద్రంలో అంగన్‌వాడీ కేంద్రం నుంచి అమ్మమాట అంగన్‌వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడీ సెక్టార్ ఆఫీసర్ సత్యవతి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 2 సంవత్సరాలు నిండిన పిల్లల పేర్లను ఇంటింటికి తిరిగి నమోదు చేసుకుంటామన్నారు. గర్భిణీలు, బాలింతలు, చంటిపిల్లలకు అంగన్‌వాడి కేంద్రంలో అందించే సేవల గురించి తెలిపారు. రెండున్నరేళ్ల నుంచి ఐదేళ్ల వయస్సు పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాలలో చేరి ఆటాపాటలతో ఆరోగ్యంగా ఉండవచ్చున్నారు. అంగన్ వాడి కేంద్రంలో 3ఏళ్లు దాటిన పిల్లలందరికి అక్షరాలు, అంకెలు, ఆటాపాటలతో విద్యను అందిస్తామ న్నారు. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందిం



చేందుకు కృషి చేస్తామన్నారు.




# స్వచ్ఛమిత్రలకు శిక్షణ

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :



మణుగూరు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛమిత్రలకు మణుగూరు జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎంపీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియాలో పర్యటించిన ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధికారులు

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బుధవారం ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉన్నతాధికారులు పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా రోస్టర్ విధానంలో సింగరేణి సంస్థలో ఎస్టీలకు సంబంధించిన పోస్టుల ఖాళీలను వెంటనే పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లైజనింగ్ అధికారి, ఇల్లందు ఏరియా జీఎం వీరస్వామి క్రిష్ణయ్య, ఏరియా ఇన్‌చార్జి జీఎం వెంకటరామారావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, అధ్యక్షులు ఎ.భాస్కర్, బి.నాగేశ్వరరావు, ఈ.సతీష్‌కుమార్, సింగు శ్రీనివాస్, డీవీఎస్ఎన్ ప్రవీణ్, డి.శంకర్, అప్పారావు, భూక్యా కిషన్, బొర్రయ్య, జగన్నాయక్, బానోత్ కృష్ణ, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# సఖీ మహిళా మండలి ప్రదర్శన

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :

కల్లూరు మహిళా ఎస్సై హరితపై జరిగిన దాడిని ఖండిస్తూ మణుగూరు పట్టణంలో సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఫౌండర్ నరాల సత్యనారాయణ, స్వరూపా, అడపాల సత్యవతి, ఎన్.జ్యోతి, వరలక్ష్మి, సుజాత, స్వర్ణలత, లక్ష్మి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.



# పైసలు కొట్టు... ఫ్లోర్ మీద ఫ్లోర్ కట్టు...

**- బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ నిబంధనలు వర్తించవా...?**

**- పట్టించుకోని అధికారులు**

**- బహుళ అందస్తు నిర్మాణంపై సమాచారం తెలియదన్న కార్యదర్శి**

**- అనుమతులు ఇవ్వలేదని స్పష్టం**



**చుంచుపల్లి, జూన్ 11 – ప్రభాతవార్త:**

"గ్రౌండ్ ఫ్లోర్‌కు ఒక రేటు... ఇక పైన అంతస్తులు కడితే మాత్రం వాటికో రేటు... ఇలా పైసలు కొట్టు.. ఫ్లోర్ మీద ఫ్లోర్ కట్టు... మీకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మేం చూసుకుంటాం..." అంటూ అధికారులు అభయమిస్తున్నారో ఏమో తెలియదు కానీ బఫర్ జోన్‌లో, ఎఫ్‌టీఎల్ నిబంధనలు వర్తించవా అంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు సైతం అందిన కాడికి దోచుకొని అనధికారిక అనుమతులు ఇస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దినదినాభివృద్ధి చెందుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో అధికారుల అనుమతులుల ఏకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేస్తున్నా కానీ ఎవరూ కూడా పట్టించుకోవడం లేదంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదెక్కడో కాదండోయ్ జిల్లా కేంద్రమైన కొత్తగూడెం సమీపంలోని చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో ప్రస్తుతం ఏర్పాటు చేసిన షాపింగ్ మాల్స్ వెనుక భాగంలోనే ఈ నిర్మాణాలు జరుగుతున్నాయి. దర్జాగా నిర్మాణాలు చేస్తున్నా కానీ సదరు అధికారులు తమకు ఎలాంటి సమాచారం లేదని, అసలు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తాపీగా చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. అయితే బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారులకు తెలిసినా కానీ ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**- పైసలు కొట్టు... ఫ్లోర్ మీద ఫ్లోర్ కట్టు...**

మీరు కొత్తగా ఇంటి నిర్మాణం కడుతున్నారా... అయితే జీప్లస్ 1, లేదా అంతకన్నా ఎక్కువ అంతస్తులు కూడా కట్టాలనే ఆలోచనలో ఉన్నారా... అయితే ఇక్కడికి రండి... ఎలాంటి అనుమతులు లేకుండా ఇక్కడ నిర్మాణాలు చేసుకున్నా కానీ ఏ అధికారి నోరు మెదపరు. ఇక్కడ ఎవరు ఎలాంటి నిర్మాణాలు చేసుకున్నా కానీ తాము అడిగినంత ఇస్తే తమకేమీ పట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. అయితే ఈ లాజిక్కు తెలియకుండా చాలా మంది కార్యాలయాల చుట్టూ అనుమతుల కోసం



తిరుగుతూ నిరీక్షించాల్సి వస్తోందంటూ ప్రజలు ఎద్దేవ చేస్తున్నారు. కాసులిస్తే ఏ అధికారి అయినా దిగి రావాల్సిందే అంటూ ఇక్కడ రియల్టర్లు, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేసే వారు నిరూపిస్తున్నారు. ఏ అధికారి అయినా సరే తలొగ్గాల్సిందే అంటూ తేట తెల్లమవుతోంది. ఇది నిజం కాకపోతే సదరు అధికారులు ఎందుకు అక్కడికి వెళ్లి నిర్మాణ పనులను నిలిపివేయడం లేదంటూ ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు దాడులు చేసి నిర్మాణ పనులను ఆపే ప్రయత్నం ఎందుకు చేయడం లేదంటూ ప్రజలు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు.

**- బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ నిబంధనలు వర్తించవా...?**

జిల్లాకేంద్రం సమీపంలోని విద్యానగర్‌కాలనీలో ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ ఉన్న ప్రాంతం అంతా బఫర్ జోన్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. అయితే అది సరిపోదన్నట్లు ఇప్పుడు ఆ షాపింగ్ మాల్స్ వెనుకవైపు ఏకంగా బహుళ అంతస్తు నిర్మాణం జరుగుతోంది. ఎఫ్‌టీఎల్ బఫర్ జోన్ అంటే... నిర్మాణ, ఇతర అభివృద్ధి కార్యకలాపాలు పరిమితం చేయబడిన నీటి వనరుల చుట్టూ ఉన్న ప్రాంతాలను బఫర్ జోన్‌లు అంటారు. ఈ మండలాలు నీటి వనరులను కాలుష్యం నుంచి రక్షించడానికి, నేల కోతను నిరోధించడానికి పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అంటే చెరువు భూమి, లోతట్టు ప్రాంతం, పంట కాలువలను పూడ్చివేసి వాటిపై ఈ నిర్మాణాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్మాణాలతో ప్రధాన రహదారిపై విద్యానగర్‌కాలనీ వద్ద భారీగా వరదనీరు చేరుతోంది. దీంతో వచ్చిపోయే వాహనాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు అన్ని తెలుసు, బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ నిబందనలు వారికి వర్తించవా అంటూ నిలదీస్తున్నారు.

**- బహుళ అందస్తు నిర్మాణంపై సమాచారం తెలియదన్న కార్యదర్శి**

అయితే విద్యానగర్‌కాలనీలో ప్రధానరహదారి పక్కన ఏర్పాటు చేసిన షాపింగ్‌మాల్ వెనుక భాగంలో దర్జాగా బహుళ అంతస్తు నిర్మాణాలు జరుపుతున్నారని, దీనికి మీరు అనుమతులు ఇచ్చారా అంటూ 'వార్తా' పత్రిక పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా... మేం ఎలాంటి అనుమతులు ఇవ్వలేదు. అసలు బహుళ అంతస్తు నిర్మాణంపై తమకు ఎలాంటి సమాచారం తెలియదు అని స్పష్టం చేశారు. అయితే బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ నిబంధనలు వర్తించవా అని అడిగితే తమకేమీ తెలియని చెప్పడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**- బోడా బిబ్లి చిత్రపటానికి నివాళులు**

**కామేపల్లి, జూన్ 11 ప్రభాత వార్త :**

కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన మాజీ సర్పంచ్ బానోత్ లక్ష్మి తల్లి బోడా బిబ్లి దశదినకర్మలో ఇల్లందు ఎమ్మె ల్యే కోరం కనకయ్య బుధవా రం పాల్గొని బీబ్లి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.వారి కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి మనో ధైర్యం కల్పించారు.అనంతరం మాట్లాడుతూ గ్రామానికి మం జూరైన ఇందిరమ్మ ఇళ్ళను వెం టనే నిర్మించుకోవాలని లబ్ధిదా రులను కోరారు.మరి కొందరికి ఎస్టి కోటలో వచ్చే ఇందిరమ్మ ఇళ్లను గరిడేపల్లి గ్రామానికి ఇస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నాయకులందరూ ఐక్యమత్యంతో పనిచేసి రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గింజల



నరసింహారెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య,నాయకులు నల్లమో తు వెంకట నరసయ్య,మాజీ సర్పంచులు దారావత్ రాంజీ, బానోత్ మత్రునాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోతు గోపి,రాములు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# సింగరేణి హైస్కూల్ ప్రారంభం

**ఇల్లందు, జూన్ 11, ప్రభాతవార్త:**




ఇల్లందులో నేటి నుంచి 2025 26 విద్యా సంవత్సరం సింగరేణి పాఠశాల ప్రారంభం కానున్నందున బుధవారం సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 26 విద్యా సంవత్సరంలో పాఠశాల మొదటి రోజు నుండే విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఒలింపియాడ్, గేమ్స్, ఎన్సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్, కల్చరల్ లలో విద్యార్థులకు హోలిస్టిక్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గత సంవత్సరం ఎస్ఎస్సి రిజల్ట్స్ లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా సింగరేణి విద్యార్థులు మంచి మార్కులు సాధించారని గుర్తు చేశారు. గొప్ప ఇన్ఫ్రా స్ట్రక్చర్ అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్న సింగరేణి పాఠశాలను ఎంచుకోవాలని కార్మికులు, స్థానికులను కోరారు. అదేవిదంగా కొత్తగూడెం సింగరేణి డిగ్రీ కాలేజ్ లో గోల్డెన్ జూబ్లీని పురస్కరించుకొని బీఎస్సీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లర్నింగ్, బీఎస్సీ డేటా సైన్స్, బిఏ కంప్యూటర్ అప్లికేషన్స్ వంటి నూతన కోర్సులను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభించనున్నట్లు, అడ్వాన్స్ కోర్సులు అయినందున కార్మికులు, స్థానికులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. సుధాకర్, అడ్మిన్స్టేటివ్ ఇంచార్జ్ బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడి బాట..



**ఇల్లందుటౌన్, జూన్ 11 ప్రభాతవార్త:**

పట్టణంలోని 13వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీ హమాలీ బస్తీ 1,2,3 అంగన్వాడీ కేంద్రాలలో బుధవారం అమ్మ మాట, అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ రోహిణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలలో తమ పిల్లల పేర్లు నమోదు చేయించుకుని వారి భవితకు పునాదులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయకుమారి, నాగమణి, మల్లికాంబ, సుజాత, ఆయాలు షాహీన్, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు..

**ఇల్లందు టౌన్, జూన్ 11, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు నేడు మున్సిపల్ పరిధిలోని 24 వార్డులలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు, లబ్ధిదారులు, పార్టీ శ్రేణులు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ బాధ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నాచారంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**దమ్మపేట జూన్ 11 ప్రభాతవార్త:**

వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట వారి ఆధ్వర్యంలో మండలంలోని నాచారం గ్రామపంచాయతీ వద్ద రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు రాఘవరావు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులతో శాస్త్రవేత్తలను మమేకం చేయడానికి ఈ కార్యక్రమం చేపట్టటం నిజంగా అభినందనీయం అన్నారు. ముందు ముందు ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టి రైతులకు మేలు చేకూర్చేలా చేయాలని అన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విత్తనాలు మరియు రసాయనాలు కొనుగోలు చేసినప్పుడు రైతులు తప్పనిసరిగా రసీదులను భద్రపరచుకొని, ఏదైనా సమస్యలు వచ్చినట్టయితే వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే రైతులు నష్టపోకుండా ఉంటారు అని అన్నారు. సాగునీరు వినియోగంలో పాటించాల్సిన శాస్త్రీయ మెలకువలను రైతులకు వివరించారు. పంట మార్పిడి వలన సుస్థిరమైనటువంటి దిగుబడులు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్త



డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ రైతులు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా రసాయన ఎరువులను సమతుల్యంగా వాడాలి అన్నారు. రైతులు పంట మార్పిడి చేయటం, పంట అవశేషాలను భూమిలో కలియదండటం వలన భూసారం పెరుగుతుంది అన్నారు. రైతులు పంటల సాగులో పాటించవలసిన శాస్త్రీయ మెలకువలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ రమేష్, ఉద్యాన విస్తరణ అధికారి ఈశ్వర్, వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, నాచారం రైతులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ మిత్రులకు ప్రత్యేక శిక్షణ

**దమ్మపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త :**

స్వచ్ఛ మిత్రులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని మండల పరిధిలోని పట్వారిగూడెం ఉన్నత పాఠశాలలో ఎంఈఓ కే. లక్ష్మి బుధవారం ప్రారంభించారు. నేటి నుంచి పాఠశాలల పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్ల పరిశుభ్రత, మధ్యాహ్న భోజనం తర్వాత శుభ్రతపై స్వచ్ఛ మిత్రులకు ప్రత్యేక శిక్షణను నిర్వహించారు. కార్యక్రమంలో పట్వారి గూడెం ప్రభుత్వ వైద్యాధికారి డి. దివాకర్ పరిశుభ్రతకు వాడే పరికరాలు, రసాయనాలు ఎలా ఉపయోగించాలనే దానిపై స్వచ్ఛ మిత్రులకు కొన్ని సూచనలు చేశారు.




కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ పట్వారి గూడెం ప్రధానోపాధ్యాయులు మెచ్చ వెంకటేశ్వరరావు ,రవి ,శ్రీలత ,స్వచ్ఛ మిత్రులు పాల్గొన్నారు.

# బడిబాట లో ఉపాధ్యాయులు

**దమ్మపేట రూరల్, జూన్ 11 ప్రభాతవార్త :**

జయశంకర్ బడిబాట కార్యక్రమాల లో భాగంగా దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మండల పరిధిలోని మల్లారం గ్రామంలో బుధవారం పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు, పాఠశాలల్లో పిల్లలను చేర్పి విధంగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. డ్రాప్ అవుట్ లేకుండా ప్రతి ఇంటికి వెళ్లారు. ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాలు, యూనిఫాం, నోటుబుబుక్స్ గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. దూరం నుండి వచ్చే విద్యార్థులకు ఖర్చులను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని పాఠశాల్లో నాణ్యమైన విద్యా అందించడానికి ఉపాధ్యాయులు ఉన్నరని




తెలిపారు. కార్యక్రమంలో దమ్మపేట పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరాచారి, అత్తిలి శ్రీనివాసరావు, భాగ్యలక్ష్మి, మల్లారం ఎంపీపీ ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు పామర్తి నాగమణి పాల్గొన్నారు.

# స్వచ్ఛ మిత్రుల పాత్ర కీలకమైనది: ఎంపీడీవో

**అశ్వారావుపేట టౌన్ జూన్ 11 ప్రభాతవార్త**

విద్యా వ్యవస్థలో ముఖ్యంగా పాఠశాలల్లో స్వచ్ఛ మిత్రుల పాత్ర ఎంతో కీలకమైనదని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలిక ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ మిత్రులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ పి ప్రసాద్ రావు ప్రారంభించగా ముఖ్య అతిధిగా విచ్చేసిన ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో స్వచ్ఛ మిత్రుల గురించి, పాఠశాలల్లో వారి అవసరాన్ని గురించి తెలియజేశారు. పాఠశాలల పరిశుభ్రత విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత, ఆట ప్రాంగణం. మధ్యాహ్న భోజన సమయం, మరుగుదొడ్ల పరిశుభ్రత గురించి వివరంగా తెలియజేశారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే వారికి తెలియజేయాల్సిన వ్యక్తిగత అంశాలను, పాఠశాల పరిశుభ్రతను సంబంధించి శిక్షణ కార్యక్రమాన్ని పి పి టి ద్వారా బి శ్రీశైలం చక్కగా వివరించారు. అనంతరం పాఠశాలల్లో పరిశుభ్రతకు సంబంధించిన



ఏఏ సామాగ్రి కొనుగోలు చేయాలి వాటిని ఎలా వాడాలి అన్న అంశాన్ని కూడా వివరంగా తెలియజేయడం జరిగింది. పాఠశాలల్లో మొక్కల పంపిణీ మధ్యాహ్న భోజనానికి ఎంతో తోడ్పాటుగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎన్ కొండలరావు, మరో హెచ్ఎంపీ హరిత, సీఆర్పీలు మల్లేష్ నాయక్, జ్యోతి, రామారావు, సిసిఓ మహబూబ్, ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా కల్పించడమే భూ భారతి లక్ష్యం..

## - తహశీల్దార్ వట్టం ముత్తయ్య



**కరకగూడెం,ప్రభాతవార్త:** దీర్ఘకాలిక భూ సమస్యలను పరిష్కరించడానికి ఖిభూ భారతి చట్టంఖి రూపొందించబడిందని తహశీల్దార్ వట్టం ముత్తయ్య పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం మండల కేంద్రంలోని కరకగూడెం గ్రామా పంచాయతీ లో నిర్వహించిన భూ భారతి రెవిన్యూ సదస్సులో మాట్లాడుతూ.. రైతులకు భరోసా కల్పించడమే ఈ నూతన చట్టం లక్ష్యమని, గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. అంతేకాకుండా గతంలో రిజిస్ట్రేషన్ లేని సాదా బైనామాలను క్రమబద్ధీకరించడం, వారసత్వ భూముల సమస్యలను తీర్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. భూ రికార్డుల్లో తప్పుల సవరణ, మ్యూటేషన్ సమస్యలను పరిష్కరించేందుకు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలో అప్పీల్ వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు. అలాగే సుమారు 60 సంవత్సరాల నుండి అసైన్డ్ భూములను సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వాటికీ పట్టాలి ఇప్పించి తమకు హక్కులు కల్పించాలని గ్రామస్థులు వేడుకోగా ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్తామని వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. రెవిన్యూ సదస్సులు పారదర్శకంగా నిర్వహించి భూ భారతి చట్టం యొక్క లక్ష్యాలు, దాని అమలు ప్రక్రియ, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారూ .ఈ కార్యక్రమంలో ,ఆర్ఐ కృష్ణ ప్రసాద్, రెవిన్యూ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




# పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

**అశ్వారావుపేట రూరల్ జూన్ 11 ప్రభాతవార్త**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం గురించి మండలం లోని పంచాయతీ సెక్రటరీలకు అవగాహనా కార్యక్రమం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ మదన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో పలు అంశాలపై వివరించారు. జరిగింది. త్వరిత గతిన ఇళ్ళు నిర్మాణం నకు మార్కింగ్ ఇవ్వడం, లబ్ధిదారులకు కావలసిన ఇసుక కు కూపన్ ఇవ్వడం త్వరిత గతిన ఇళ్ల నిర్మాణం పూర్తిగావించి తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న రూ.5 లక్షలు వినియోగించుకోవాలని ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలియచేసినారు.

# శివాయ భూములకు చట్టబద్ధత కల్పించండి

**అశ్వారావుపేట రూరల్ జూన్ 11 ప్రభాతవార్త**



శివయ్య భూములకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ నారాయణపురం భూ భారతి రెవెన్యూ సదస్సులో వినతి పత్రం అందజేశారు. బుధవారం నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైతులు రెవెన్యూ అధికారి డిటికి వినతి పత్రం సమర్పించారు. రైతులు యొక్క ముఖ్య ఉద్దేశం ఏమనగా సుమారుగా 40 సంవత్సరాల నుంచి వ్యవసాయం చేసుకుంటున్నామని అయితే 1/70 యాక్ట్ కారణంగా నాన్ ట్రైబల్ రైతులకు పట్టా లేదని అన్నారు. మా వ్యవసాయ భూములకు ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ పథకాలకు అర్హత లేని కారణంగా వ్యవసాయ సాగులో ఆర్థిక ఇబ్బందులు కలగడం వల్ల రైతుల యొక్క జీవన విధానం బాగోలేదని కావున నాన్ ట్రైబుల్( శివాయి) వ్యవసాయ భూములకు చట్టబద్ధత కల్పించి. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సబ్సిడీ వర్తించే విధంగా ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం సొసైటీ చైర్మన్ నిర్మల పుల్లారావు, జక్కుల రాంబాబు, చందా కుమారస్వామి, ఇంటి శ్రీనివాస్, ఆకుల పెద్ద శ్రీను, కొడారి వెంకటేష్, గుర్రం వెంకన్న బాబు, రైతులు పాల్గొన్నారు.

# ఈ నెల 14వరకు లోక్అదాలత్

## - మణుగూరు సీఐ పాటి నాగబాబు



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 11 :**

ఈ నెల 14వరకు నేషనల్ లోక్ అదాలత్ జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు మణుగూరు నందు జరుగుతుందని, రాజీపడదగిన కేసులు ఉంటే రాజీపడాలని మణుగూరు సీఐ పాటి నాగబాబు తెలిపారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. డ్రంక్అండ్‌డ్రైవ్ కేసులు ఉన్నవారు కూడా వచ్చి తక్కువ ఫైన్ ఉన్నందున కోర్టులో ఫైన్ కోట్టుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 14వరకు నేషనల్ లోక్ అదాలత్ జరుగుతుందని ఆయన తెలిపారు.

# స్థానిక సంస్థల్లో సమస్యల పరిష్కారానికై నిరసన గళమెత్తిన సిపిఎం...

**- ఎంపీఓకి వినతి..**

కొణిజర్ల జూన్ 11 ప్రభాతవార్త:

రాజకీయ జోక్యం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి,గ్రామాల్లో అపరిష్కృతంగా పేరుకుపోయిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు, ప్రజలుతో కలిసి నిరసన గళమెత్తినారు.బుధవారం కొణిజర్ల మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల్లో స్థానిక సమస్యలపై సత్వరమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు అధ్యక్షతన నిర్వహించి,స్థానిక కొణిజర్ల ఎంపీఓ. రాజేశ్వరికి వినతి పత్రం అందించినారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ,సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామాల్లో చాలామంది పేదవారు ఉన్నారని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయ జోక్యం లేకుండా అందరికీ ఇవ్వాలని ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలం కూడా ఇవ్వాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అదేవిధంగా వితంతువు, వృద్ధాప్య పింఛన్లు వెంటనే4000 రూపాయలు పెంచి ఇవ్వాలని, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇవ్వాలని, కళ్యాణ లక్ష్మి పథకంలో నగదుతో పాటు తులం బంగారం ఇవ్వాలని, వర్షాకాలం ప్రారంభమైనందున అన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ప్రారంభించి డ్రైనేజీలు శుభ్రంచేసి వీధిలైట్లు, తాగునీరు సమస్యలు పరిష్కరించాలని, మహిళలకు ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు



2500 రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఉపాధి హామీ పనిలో కొలతలతో సంబంధం లేకుండా 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లో దళితులకు స్మశానా వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు సుంకర సుధాకర్, దొడ్డపునేని కృష్ణార్జునరావ్ షేక్ అబ్దుల్ చింతపల్లి ప్రసాదు చల్ల నారాయణ. చెరుకుమల్లి మోహనరావు బుర్రి గోపయ్య బలమాలయోహాను బొడ్డుపల్లివీరభద్రం కొలుపుల సాంబయ్య . కావూరి సత్యనారాయణ అన్నారపు వెంకటేశ్వర్లు యాస తిలక్. యాసవెంకటేశ్వర్లు బానోత్ హరిచంద్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**సమస్యలు పరిష్కరిస్తాం: ఎంపీఓ**

రాజేశ్వరి స్థానిక సంస్థల్లో సమస్యలు ఉన్నది వాస్తవమేనని, అందుకు ప్రధాన కారణం నిధుల లేమి,అట్టి సమస్యను ఎదుర్కొంటూనే అధిగమించడం కోసం ప్రయత్నం కొనసాగిస్తూనే ఉన్నామని, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి స్థాయిలో పరిష్కారమయ్యేలా కృషి చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్యే చొరవతో నిధులు మంజూరు

**- 30 లక్షలతో జూనియర్ కాలేజీ మరమ్మత్తు పనులు**

**- కృతజ్ఞతలు తెలిపిన ప్రిన్సిపాల్ సిబ్బంది**

**- ప్రిన్సిపల్ సిబ్బందిని అభినందించిన విద్యాశాఖ డైరెక్టర్ డిఐఈఓ**

కారేపల్లి జూన్ 11 ప్రభాతవార్త :

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025 26 సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల్లో జిల్లాలో 110 అడ్మిషన్లు చేసిన ప్రిన్సిపాల్ విజయ్ కుమారి అధ్యాపక సిబ్బందిని విద్యాశాఖ డైరెక్టర్ డి ఐ ఈ ఓ అభినందించారు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మరమ్మత్తుల కోసం 30 లక్షల రూపాయలు నిధులు మంజూరు కాగా బుధవారం సంబంధిత కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు



మండలంలోని వివిధ పంచాయతీలు ఇతర మండలాలకు చెందిన విద్యార్థులు ఈ కళాశాలలో ఇంటర్ చదువుతున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న కళాశాల భవనాలు వర్షానికి వర్షానికి కురుస్తుండడంతో పడుతున్న ఇబ్బందులను కళాశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి జిల్లా అధికారులు వైరా శాసనసభ్యులు దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించారు. ఈ క్రమంలో వైరా శాసనసభ్యులు అధికారులతో మాట్లాడి విద్యార్థుల ప్రయోజనం కోసం నిధులు మంజూరు చేయాలని కోరడంతో ఎట్టకేలకు నిధులు మంజూరు అయ్యాయి. విద్యార్థులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే చేసిన సహకారానికి కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## కామేపల్లి లో ఏరువాక పౌర్ణమి

**- పుడమి తల్లికి, కాడెద్దులకు పూజలు**

**- రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెల్లివిరియాలి**

**- మండల వ్యవసాయ అధికారి తారాదేవి**

కామేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:

కామేపల్లి మండలంలో ఏరువాక పౌర్ణమిని బుధ వారం రైతులు సాంప్రదాయబద్ధంగా జ రుపుకున్నారు.జేష్ఠ శుద్ధ పౌర్ణమిని పుర స్కరించుకొని పుడమితల్లిని,కాడెద్దులను దైవంగా పూజించారు.వ్యవసాయ పను లు చేస్తూ రైతులు పండుగలా ఏరువాక పౌర్ణమిని జరుపుకున్నారు.మండల పరి ధిలోని కామేపల్లి,తాళ్లగూడెం, హరిచం ద్రపురం,శ్రీరామ్ నగర్ గ్రామాలలో మం డల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి ఏరువాక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఈ ఏడాది వర్షాలు బాగా పడి,పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతులకు ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఏడాది రైతన్నల ఇంట పం డుగ వాతావరణం వెల్లివిరియాలని కోరారు.



## పాఠశాలల పరిశుభ్రతపై స్వచ్ఛ మిత్రలకు శిక్షణ

కామేపల్లి, జూన్ 11 ప్రభాతవార్త:



కామేపల్లి మండల పరి ధిలోని ప్రభుత్వ ప్రాథమిక,ప్రా థమికోన్నత,ఉన్నత పాఠశాల ల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికు లకు బుధవారం కామేపల్లి రైతు వేదిక లో నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి జి.వెంకట్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ భావి భారత పౌరులైన విద్యా ర్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అందరూ ఆరోగ్యంగా ఉండేటట్లు పాఠశాల పరిసరా లను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయిలో కార్యరూపం దాల్చి అందరి ఆరోగ్యాలను కాపాడాలని సూచించారు.ఈ తరగతులకు రిసోర్స్ పర్సన్ గా టి.వెంకన్న, ఎస్.సుజాత,టి.విజిత వ్యవహరించారు.మండల పరిధిలోని పారిశుద్ధ్య కార్మి కులు.ఎంఐసి కోఆర్డినేటర్ జి.బాలాజీ సీసీవో శ్రీను, మండల సిఆర్పిలు మోహన్, రమేష్,చందులాల్,నాగేశ్వర రావు, సిబ్బంది చిప్పలపల్లి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## కొడవటిమెట్ట, మిట్టపల్లిలో భూ రెవెన్యూ సదస్సులు

తల్లాడ, జూన్ 11, ప్రభాతవార్త



మండల పరిధిలోని కొడవటిమెట్ట, మిట్టపల్లి గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వి. సురేష్‌కుమార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని భూ భారతి కార్యక్రమం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. భూ భారతి చట్టం రూపకల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిపాటు నియమ నిబంధనలను అమల్లోకి తీసుకువచ్చి వాటిని అమలుచేయడం కోసం మొదటి విడతగా గ్రామ సభలు నిర్వహించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తుందని, రైతులు కూడా తమ సమస్యలను ప్రభుత్వం నిర్దేశించిన నమూనాలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మిట్టపల్లిలో 200కు పైగా అర్జీలు డిటి స్టాలిన్ ఆధ్వర్యంలో సిబ్బంది సేకరించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్లు ఎం. భాస్కర్, ఖాజా మొయినుద్దీన్, సిబ్బంది కోలా వెంకటేశ్వర్లు, షేక్ రహీం, షేక్ జాని షరీఫ్, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రంగారావును ఘనంగా సన్మానించిన మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నాయకులు

వైరా,మే11,ప్రభాతవార్త:



వైరా పిసిసి ప్రధాన కార్యదర్శిగా నిన్న నియమితులైన కట్ల రంగారావుని వారి కార్యాలయం నందు వైరా మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిసి శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ప్రధాన కార్యదర్శిగా నియమితులైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మిషన్ భగీరథ వర్కర్స్ యూనియన్ నాయకులు గుడిమళ్ల జ్ఞానరత్నం, తోటకూర వీరబాబుయాదవ్, అరికట్ల వినయ్, కాజా, అంతోటి ఆనందరావు, గుండ్ల నర్సింహారావు, హరికృష్ణ, మల్లబోయిన సైదులు, ధర్మపురి రవితేజ, నవీన్ షేక్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నెంబర్లు మార్పు: డిఈ శ్రీనివాసరావు

వైరా,మే11,ప్రభాతవార్త:

వైరా విద్యుత్‌శాఖ డిఈ శ్రీనివాసరావు విద్యుత్ అధికారులకు సంబంధించిన ఫోన్ నెంబర్లు మారి కొత్త నెంబర్లు ప్రజలందరికి అందుబాటులోకి వచ్చాయని తెలియజేశారు. విద్యుత్ సమస్యలు వసేనత ఆ నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలియజేశారు. వినియోగదారులు తమ ప్రాంతాల వారీగా నెంబర్లను సేవ్ చేసుకొని కరెంటు పోయినా లేదా ఇతర సమస్యలు ఉన్నా సంప్రదించవచ్చు. వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల నివారణకు తడి చేతులతో స్విచ్‌లు తాకకుండా తెగిపడిన తీగలకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. కొత్త నెంబర్ల జాబితాను వాట్సాప్ వేదికగా షేర్ చేశారు. కరెంటు పోయినా,ఫ్యూజ్ ఫెయిల్ అయినా లైవ్‌స్టాల్ వంటి సమస్యలు ఉంటే విద్యుత్‌శాఖ సిబ్బందికి కాల్ చేసి సమాచారం పొందవచ్చు అని విద్యుత్‌శాఖ వారు తెలియజేశారు.

# భూ భారతిద్వారా రైతు సమస్యలు పరిష్కరించుకోండి...

**- తుంబూరు లింగపాలెం సదస్సులో ఎమ్మెల్యే**

*సత్తుపల్లి జూన్ 11 ప్రభాతవార్త :*

గత పాలనలో ధరణిపోర్టల్ వల్ల రైతుల పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయోగాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టారని ఈ చట్టం ద్వారా రైతు సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ రైతులకు సూచించారు. సత్తుపల్లి మండలం తుంబురు, ఏం సూర్ మండలం లింగపాలెం గ్రామాల్లో బుధవారం తాసిల్దార్లు పున్నం సత్యనారాయణ, మాణిక్యరావుల, ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు లు నిర్వహించారు. ఈ సదస్సులకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా90 శాతం రైతులు సమస్యలు పరిష్కరించుకోవచ్చు అని ఆమె అన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల లకురైతులు హాజరైసద్వినియోగం చేసుకొని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఏ శివకృష్ణ రెవిన్యూ ఇన్స్పెక్టర్లు హరిప్రసాద్, జాన్ మియా,, సొసైటీ అధ్యక్షులు సిలుకుర్తి కృష్ణమూర్తి, సీఈవో వెంకటరత్నం, కాంగ్రెస్ నాయకులు వెల్ది జగన్ మోహన్ రావు, ఫైజుద్దీన్, ఎంపీడీవో రాజారావు ఎస్ ఐ కవిత అధికారులు అనధికారులు హాజరైన వారి లో ఉన్నారు.

# మోటార్ దొంగతనం కేసులో ముగ్గురికి రిమాండ్

*కొత్తగూడెం/సుజాతనగర్, జూన్ 11 - ప్రభాతవార్త:*

నరసింహసాగర్ గ్రామానికి చెందిన లవుడియా తులసి రామ్ పొలం లో ఇటీవల దొంగతనం గురైన వ్యవసాయ మోటార్ కేసులో ముగ్గురు నిందితులను బుధవారం రిమాండ్ కు పంపించినట్లు సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం. రమాదేవి తెలిపారు. మోటార్ ను ది 2025మే 8న రాత్రి సమయంలో, ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించినారని 26.05.2025 న సుజాతనగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, గుర్తుతెలియని దొంగల గురించి విచారిస్తుండగా, నరసింహసాగర్ గ్రామానికి చెందిన బాధావత్ నరేందర్ మరియు అతని తమ్ముడు బాదావత్ గణేష్ అని ఇద్దరు వ్యక్తులు తులసిరాంకు చెందిన మోటార్ను దొంగలించినారని సమాచారం మేరకు బుధవారం ఉదయం 10 గంటల సమయంలో శ్రీ. రమాదేవి తన సిబ్బంది తో కలిసి, సర్వారం నుండి నరసింహ సాగర్ వైపు వెళుతున్న బీటీ రోడ్డు మీద వాహన తనిఖీలు చేస్తుండగా, ఇట్టి ఇద్దరు వ్యక్తులు నడుచుకుంటూ వస్తూ పోలీసులను చూసి భయపడి పారిపోతుండగా, పోలీస్లు ఆ వ్యక్తులను వెంబడించి పట్టుకొని విచారించగా, వారిద్దరూ తులసీరాం కు చెందిన వ్యవసాయ పొలం నుండి మోటార్ ను దొంగలించి, అట్టి మోటార్ను సుజాతనగర్ నగర్ గ్రామ శివారులో ఉన్నటువంటి కోమారి అప్పారావు స్క్రాప్ షాప్ వద్ద ₹ 3000 రూపాయలకు అమ్మినామని నేరాన్ని ఒప్పుకోని, అట్టి డబ్బులు ఇద్దరు



అన్నదమ్ములు కూడా సమానంగా పంచుకొని ఖర్చు పెట్టుకోగా, మిగిలిన డబ్బులు 1800 రూపాయలు తీసి చూపించగా పోలీస్ వారు అట్టి ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిద్దరి వద్ద నుంచి 1800 రూపాయలను స్వాధీనం చేసుకోవడం జరిగింది . అనంతరం సుజాత నగర్ గ్రామ శివారులో ఉన్నటువంటి కోమారి అప్పారావు స్క్రాప్ షాపు వద్దకు వెళ్లి వీరిద్దరూ దొంగలించిన అమ్మిన మోటార్ ను చూపించగా అట్టి స్క్రాప్ షాప్ యజమాని కోమారి అప్పారావును అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి వీరిద్దరూ అమ్మిన మోటార్ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం ఎస్సై రమాదేవి ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టుకు పంపించడం జరిగింది.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమం

*పినపాక ప్రభాతవార్త, జూన్ 11:*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రిజిస్ట్రేషన్ కార్యక్రమన్ని మండల కేంద్రం పినపాక,తోగూడెం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించబడింది. కార్యక్రమం వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) రమేష్ నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు ఆధార్ నంబర్ ఆధారంగా తమ పేర్లను నమోదు చేయించుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ తో రైతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే వివిధ రకాల పథకాలు,సబ్సిడీలు, ప్రయోజనాలకు వారు అర్హత పొందగలుగుతారన్నారు. రైతుల భాగస్వామ్యంతో సజావుగా సాగిన ఈ కార్యక్రమం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. మరింత మంది రైతులు అవకాశాన్ని వినియోగించుకొని తమ రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకోవాలని అధికారులు



సూచించారు.

## జాతీయ లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**- ఎస్ఐ రాజ్ కుమార్**



*పినపాక ప్రభాతవార్త, జూన్ 11:*

జాతీయ లోక్అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇ బయ్యారం ఎస్ఐ రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఇ బయ్యారం పోలీస్ స్టేషన్ లో బుధవారం అయన మాట్లాడుతూ జూన్ 14న జాతీయ లోక్అదాలత్ నిర్వహించబడుతుందని మండల ప్రజలు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కోర్టుల్లో ఎప్పటి నుంచో ఉన్న కేసులను రాజీ చేసుకుని,కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు లోక్ అదాలత్ పనిచేస్తుందన్నారు. అధిక సంఖ్యలో క్రిమినల్,సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను జాతీయ లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవాలని సూచించారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**- వాహనదారులకు ఎస్సై సూచనలు**

*కరకగూడెం, ప్రభాతవార్త:*



వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని కరకగూడెం ఎస్సై పీవీఎన్ రావు సూచించారు. ఈ మేరకు ఆయన బుధవారం రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు, ట్రాఫిక్ నిబంధనల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని పలు చోట్ల ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించకూడదని సూచించారు. రోడ్డు భద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలకు విలువ ఇవ్వాలని కోరారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## వేంసూర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికుల శిక్షణ కార్యక్రమం ఏర్పాటు

*వేంసూర్, జూన్ 11, ప్రభాతవార్త:*



వేంసూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం రోజు మధ్యాహ్న భోజన కార్మికులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. వేంసూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బికె. నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంఈఓ చలంచర్ల. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధన ప్రకారం మధ్యాహ్న భోజనం వండి పిల్లలకు అందించాలని కోరారు. పరిశుభ్రత పాటిస్తూ వంట పరిసరాలు వ్యక్తిగత, పరిశుభ్రత ఉండాలని తెలియజేశారు. తాజా కూరగాయలు, ఆకుకూరలు, పప్పు అన్ని నాణ్యత కలిగినవి వాడాలని సూచించారు. కార్యక్రమంలో వేంసూరు కాంప్లెక్స్ లోని చౌడవరం, కల్లూరుగూడెం హైస్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు. కిచిడి, సాంబారు, మిక్స్డ్ వెజిటబుల్ కర్రీ మొదలైనవి ఎలా తయారు చేయాలో వీడియోలు రూపంలో ప్రదర్శించారు. రేపటినుండి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న సందర్భంగా మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తలు తీసుకొని, విద్యార్థులకు పరిశుభ్రమైన రుచికరమైన భోజనం అందించాలని ఎంఈఓ తెలియజేశారు. మంగళవారం రోజు ఖమ్మంలో జరిగిన శిక్షణలో పాల్గొన్న వేంసూరు మధ్యాహ్న భోజన కార్మికురాలు షేక్. ఆదాంబి మాట్లాడుతూ మండలంలోని మధ్యాహ్న భోజన కార్మికులందరూ నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని పాఠశాల విద్యార్థులకు అందిస్తామని తెలియజేశారు. మండలంలోని అన్ని పాఠశాలలో పారిశుధ్య కార్మికులకు జరిగిన ఒకరోజు శిక్షణలో రిసోర్స్ పర్సన్ గా మాణిక్ చంద్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్ పిలు రమాదేవి, రమేష్, సిసిఓ సల్మా కౌసర్, మధ్యాహ్న భోజన, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచండి

*పెనుబల్లి, జూన్ 11, ప్రభాతవార్త:*

పెనుబల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వచ్ఛ మిత్ర సభ్యులకు బుధవారం పి యం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వి యం బంజర నందు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం నందు మండల విద్యాశాఖాధికారి, పెనుబల్లి యస్. సత్యనారాయణ మాట్లాడుతూ రేపటి నుంచి పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న నేపథ్యంలో స్వచ్ఛ మిత్ర సభ్యులు పాఠశాల తరగతి గదులు, పాఠశాల ఆవరణ, మూత్రశాలలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడా నీరు నిల్వకుండా చూడాలని, పాఠశాల నందు చెత్తను గ్రామ పంచాయతీ ట్రాక్టర్స్ ద్వారా బయటకు తరలించాలని. విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ యన్ వి హెచ్ ప్రసాద్, దీపిక పరికరాలను వినియోగించి శుభ్రం చేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి వి రామారావు, బండి రాము , సిఆర్ పి లు, మండల వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రైవేట్ వద్దు.. ప్రభుత్వ పాఠశాల ముద్దు..

**- ఎంఈవో రాయల వీరస్వామి**

కూసుమంచి, జూన్ 11 (ప్రభాతవార్త) :



ప్రభుత్వ పాఠశాలలే ముద్దు, ప్రైవేటు పాఠశాల వద్దు అని కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బడిబాటలో భాగంగా కూసుమంచి మండలంలోని ధర్మతండా, కూసుమంచి పరిధిలోగల డబుల్ బెడ్ రూమ్ యందు కూసుమంచి సెంటర్ నుండి నెలకొండపల్లి రోడ్ లో గల ఎస్సీ కాలనీ హ్యాబిటేషన్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.



కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాల ప్రాధాన్యతను, పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ పథకాలను కార్యక్రమాలను తల్లిదండ్రులతో చర్చించి పాఠశాల, గొప్పతనాన్ని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలో కంటే మెరుగైన సౌకర్యాలు అనుభవం కలిగిన ఉపాధ్యాయులు అంతే కాకుండా ప్రభుత్వం కల్పించిన సౌకర్యాల గురించి విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ఖమ్మం నగరంలో చదువుతున్న విద్యార్థులను వారి తల్లిదండ్రులను కలిసి పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ వీరస్వామి, ఉపాధ్యాయులు జుబేదా, శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మి, సామ్యా అదేవిధంగా కూసుమంచే ఎస్సీ కాలనీ పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, స్వరూప, అనిత, విజయ కుమారి, సీఆర్పీ వెంకటేశ్వర్లు పాల్గొనడం జరిగింది.




## ప్రభుత్వ పధకాలను విస్తృతంగా ప్రచారం చేయండి

**-ఏఎంసి ఛైర్మన్ వెన్నపూసల పిలుపు**

నేలకొండపల్లి, జూన్ 11 ప్రభాతవార్తః



రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజల లోకి తీసుకు వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెన్నపూసల సీతారాములు పిలుపు నిచ్చారు. బుధవారం సదాశివపురం గ్రామం నందు కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ రాభోయే స్ధానిక సంస్ధల ఎన్నికలలో విజయం సాధించే విధంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా కల్సి పని చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యండ్రాతి రుషికేష్ తదితరులు పాల్గొన్నారు.

## శుచి, శుభ్రతతో మధ్యాహ్న భోజనం వడ్డించాలి

**- పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి**

**- కూసుమంచి ఎంఈఓ రాయల వీరస్వామి**

కూసుమంచి, జూన్ 11 (ప్రభాతవార్త) :

శుచి, శుభ్రతతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని వేడివేడిగా వడ్డించాలని మండల విద్యాధికారి రాయల వీరస్వామి అన్నారు. బుధవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహణ కార్మికులకు, శానిటేషన్ వర్కర్స్, ప్రధానోపాధ్యాయులకు వేరువేరుగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పారిశుధ్యం, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వంట పాత్రలను వేడి



నీటితో కడగాలని తెలిపారు. తాజా కూరగాయలను, ఆకుకూరలను వంటలు వాడాలని తెలిపారు. రానున్నది వర్షాకాలం కాబట్టి అప్రమత్తంగా ఉండాలన్నారు. నేటి నుంచి పాఠశాలలు ప్రారంభమవుతున్న దృష్ట్యా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందించుటకు అందరూ తోడ్పడాలని ప్రధానోపాధ్యాయుల సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెంచుటకు తోడ్పాటు అందించాలని, ఆ దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ పాపారావు, సీఆర్పీలు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూమిలో తగినంత తేమ ఉంటేనే విత్తుకోవాలి

**- జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య**

కూసుమంచి, జూన్ 11 (ప్రభాతవార్త) :

మండలంలో పత్తిగింజలు విత్తుకుని రైతులు భూమిలో తగినంత తేమశాతం ఉంటేనే నాటుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య సూచించారు. బుధవారం మండలంలోని పలు విత్తనాల దుకాణాలను ఏడీఏ సరిత, ఏవో వాణి, ఎస్సై నాగరాజు, ట్రైనీ ఎస్సై దివ్యశ్రీ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి పుల్లయ్య మాట్లాడుతూ విత్తన వ్యాపారులందరూ నిబంధనలు పాటించి వ్యాపారం చేయాలని కోరారు. నకిలీ విత్తనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిషేధిత విత్తనాలు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బిల్లుపై తప్పనిసరిగా రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన బిల్లును, ఆ ప్యాకెట్లను పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపరచుకోవాలని రైతులకు తెలియజేయాలని సూచించారు . గ్రామాలలో ఎక్కడైనా ప్రభుత్వ నిషేధించిన బిటి 3 లేదా హెచ్ టీ ప్రత్తి విత్తనాలను సరఫరా చేస్తున్నట్లుగాని, విక్రయించినట్టుగానే



సమాచారం అందితే వెంటనే వ్యవసాయ శాఖ లేదా పోలీసువారికి సమాచారం అందించాలని కోరారు. అనంతరం కుసుమంచి రెవిన్యూలోని లోక్యతండా గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా పత్తి విత్తుతున్న వ్యవసాయ క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య సందర్శించి, భూమిలో తగిన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలను పెట్టాలని సూచించారు. కలుపు యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సౌమ్య, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

**-ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడి**



నేలకొండపల్లి, జూన్ 11 ప్రభాతవార్తః

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమై విద్యను ఉపాధ్యాయులు భోదిస్తున్నారని, అందువలన తల్లిదం డ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య వెల్లడించారు. బుధవారం రాజేశ్వరపురం గ్రామ లోని ఎంపిపిఎస్ పాఠశాల నందు దాదాపు 100 మంది విద్యార్దులకు ఏకరూప దుస్తులను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎంపిడివో యం.యర్రయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా విద్య, మధ్యాహ్నం భోజనంను విద్యార్దులకు ఏర్పాటు చేస్తున్నారని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో ఏమైన మౌలిక వసతులు లేనట్లయితే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష ్కరిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు, ఎంఇవో బి.చలపతిరావు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ కృష్ణారావు, టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంగళరావు, రాజేశ్వరపురం ఎంపిఎస్ పాఠశాల హెడ్మాస్టర్ బి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం సైతం లేదు

**- ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం తప్పదు**

**- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మెచ్చ వెంకటేశ్వర్లు**

పినపాక ప్రభాతవార్త, జూన్ 11.:

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మెచ్చ వెంకటేశ్వర్లు అన్నారు.సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కల్తి వెంకటేశ్వర్లు అధ్యక్షతన బుధవారం జానంపేటలో జరిగింది. సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలను పెంచుతూ ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వం పై పోరు



తప్పదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. కేంద్రం తెచ్చిన లేబర్ కోర్టు రూల్స్ అమలు చేయమని సీఎంరేవంత్‌రెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య,జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, పార్టీ మండల కార్యదర్శి దుబ్బా గోవర్ధన్,కార్యదర్శి వర్గ సభ్యులు మడివి రమేష్,దడిగల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు






**కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్**

**ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలి**

**ప్రజలకు సరఫరా చేసే తాగునీరు నాణ్యతను రెగ్యులర్‌గా పరీక్ష చేయాలి**

**ప్రధానమంత్రి కృషి సంచయి యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష**

ఖమ్మం బ్యూరో జూన్ 11, ప్రభాతవార్త : చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు సమన్వయంతో పని చేయాలని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు సంజీత్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ, ఆర్థిక సలహాదారు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజలతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచయి యోజన (పి.ఎం.కే.ఎస్.వై), జల్ జీవన్ మిషన్ (జె.జె.ఎం) ప్రాజెక్టులపై ఇరిగేషన్, మిషన్ భగీరథ, సంబంధిత జిల్లా అధికారులతో సమీక్షించారు. ఖమ్మం జిల్లాలో పి.ఎం.కే.ఎస్.వై. క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివ రాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజె క్టు వివరాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జాయి ంట్ సెక్రటరీ సంజీత్ మాట్లాడుతూ.. చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందిం చాలనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్య లు చేపట్టిందని అన్నారు. ఖమ్మం జిల్లాలో క్షేత్ర స్థాయి పర్యటనలో మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు సరఫరా చేసే నీటి నాణ్యత చాలా బాగా ఉందని, రెగ్యులర్ గా శుద్ధి చేసిన తాగు నీరు ప్రజల ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నందుకు వారు కూడా చాలా సంతోషంగా ఉండటం గమనించామని అన్నారు. ప్రతి ఆవాసానికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, ప్రజలకు సరఫరా చేసే మంచినీటి నాణ్యత ను గ్రామ పంచాయతీ పరిధిలో రెగ్యులర్ గా పరీక్ష చేసేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చివరి ఇంటి వరకు త్రాగు నీటి సరఫరా అవుతుందా, అక్కడ నీటి నాణ్యత ఎలా ఉంది వంటి అంశాలు గ్రామపంచాయతీ ద్వారా పర్యవేక్షి ంచాలని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో తయారు చేసిన డిపిఆర్ లక్ష్యాల ప్రకారం ఆయకట్టుకు సాగునీరు అందుతుందా లేదా పరిశీలించాలని అన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు రావడం వల్ల రైతులకు వచ్చిన అదనపు ఆదాయం, సాగు పద్ధతులలో మార్పు, మారిన పంటలు వంటి అంశాలపై స్టడీ చేసి రిపోర్టు అందించాలని ఆయన సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో నీటిపారుదల ప్రాజెక్టు సాగునీరు సరఫరా కోసం పెండింగ్ పనులు ఏమైనా ఉంటే వాటిని పూర్తి చేసేందుకు కేంద్రం సహకరిస్తుందని, కేంద్రం నుంచి ఎటువంటి సహాయం కావాలో ప్రణాళికలు తయారు చేసి ప్రతిపాదనలు అందించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో 7 లక్షల 70 వేల ఎకరాల వ్యవసాయ భూమికి గాను, 4.5 లక్షల ఎకరాలకు నీటిపారుదల వ్యవస్థ క్రింద ఆయకట్టు ఉందని అన్నారు. సన్న రకం వడ్ల సాగుకు ప్రభుత్వం బోనస్ ఇస్తున్న నేపథ్యంలో వరి పంట విస్తీర్ణం పెరుగుతున్నదని అన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం గత ఏడాది 5 వేల ఎకరాల నుంచి 35 వేల ఎకరాలకు పెరిగిందని, జిల్లాలో 3 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో స్టోరేజ్ వాటర్ లేవని, కేవలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఆయకట్టు స్థిరీకరణ చేసేందుకు, నూతన ఆయకట్టు సృష్టించేందుకు ప్రస్తుతం గోదావరిపై సీతారామ ఎత్తిపోతల పథకం పనులు జరుగుతున్నాయని అన్నారు.గత ఏడాది వచ్చిన వరదల కారణంగా మారుమూల ప్రాంతాల్లో మిషన్ భగీరథ పైప్ లైన్ కొంత మేరకు దెబ్బతినడంతో లోకల్ సోర్స్ ద్వారా అక్కడ త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా 60 జనావాసాలకు అవసరం మేరకు త్రాగునీటి సరఫరా చేయలేకపోతున్న కారణంగా ఆ ప్రాంతాల్లో లోకల్ సోర్స్ వాడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సి.జి.డబ్ల్యూ.బి. టెక్నికల్ అధికారి టి. మాధవ్, సి.డబ్ల్యు.సి. టెక్నికల్ అధికారి రూపేష్, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ డి.వి. రమేష్ బాబు, సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎన్. శివధర్మ తేజ, మిషన్ భగీరథ ఎస్.ఈ. శేఖర్ రెడ్డి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు, మిషన్ భగీరథ,

## పాలన చేతకాకనే ప్రస్తుత సీఎం గత ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు

- నెర్రెలు బారిన నేలను మాగాణంలా మార్చింది కేసీఆర్
- బట్ట కాల్చి మీద వేసే ఆలోచనను ఈ ప్రభుత్వం మానుకోవాలి
- కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



కొత్తగూడెం టౌన్, జూన్ 11 - ప్రభాతవార్త: కాళేశ్వరంపై ప్రాజెక్టుపై తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పీసీ ఘోష్ కమిషన్ విచారించిన నేపథ్యంలో బుధవారం కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడారు. కాళేశ్వరంపై పిచ్చికూతలు మాని ప్రాజెక్టు గురించి అవగాహన పెంచుకోవాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు, 21 పంప్ హౌజులు, 203 కిలోమీటర్ల సొరంగాలు, 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ, 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్, 240 టీఎంసీల నీటి వినియోగం ఉందని తెలియపరిచారు. తెలంగాణ ప్రాంతానికి కాళేశ్వరం ప్రాజెక్టు జీవనధార అని అన్నారు. వడావుడ్డ తెలంగాణ భూములను సస్యశ్యామలం చేసిన మాజీ సీఎం కేసీఆర్.., కాళేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో కాళేశ్వరం ద్వారా సాగునీరు, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, హరితహారం ద్వారా చెట్లను పెంచి రాష్ట్రాన్ని హరితవనంగా మార్చిన మహోన్నత దీక్ష దక్షుడు కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక, గత ప్రభుత్వంపై నిందలు మోపడం అలవాటుగా చేసుకున్నారని ఎద్దేవా చేశారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలని చెప్పి, ఒక్క ఫ్రీ బస్ ఇచ్చి నిన్ననే ఆర్టీసీ చార్జీలను విపరీతంగా పెంచారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను తెలంగాణ ప్రజలు గ్రహించారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

## ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా వ్యాపారం నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం మహిళా మార్ట్ ను సందర్శించి పిండివంటలను కొనుగోలు చేసిన కలెక్టర్**



ఖమ్మం, జూన్ 11, ప్రభాతవార్త : ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా న్యాయబద్ధంగా మహిళా సంఘాలు వ్యాపారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం ఖమ్మం నగరంలో ఉన్న మహిళా మార్ట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. మహిళా మార్ట్ నిర్వహణలో మహిళలు ఎదుర్కొన్న అనుభవాలను, ఇంకా ప్రభుత్వ పరంగా ఏమైనా సౌకర్యాలు కావాలని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యాపారం విస్తరించేందుకు కొత్త, కొత్త ఆలోచనలు, కొనుగోలుదారులకు అవసరమైన ఉత్పత్తులను ఉంచే విధంగా ఏర్పాటు చేస్తూ వారి యొక్క సలహాలను తీసుకోవాలని మహిళా సభ్యులకు కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ..కల్తీలేని నాణ్యమైన పదార్థాలు సరసమైన ధరలకు ఖమ్మం మహిళా మార్ట్ లో లభిస్తాయనే నమ్మకం ప్రజలలో ఏర్పడుతున్నదని, దానిని నిలబెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. మన దగ్గర ప్యాకింగ్ కూడా అద్భుతంగా జరుగుతుందని, ఇదే విధానం కొనసాగించాలని అన్నారు.ఖమ్మం మహిళా మార్ట్ లో ఎటువంటి పదార్థాలు విక్రయించాలో జిల్లా మహిళా సమాఖ్యలో చర్చించుకొని మీరు మాత్రమే నిర్ణయించాలని అన్నారు. ఒక ర్యాక్ లో మహిళా సంఘాలు తయారు చేసే పదార్థాలను ప్రత్యేకంగా పెట్టాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ నుంచి వచ్చే లాభాలతో వ్యాపార విస్తరణకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనారోగ్యం కల్గించే పదార్థాలు మన మహిళా మార్ట్ లో అమ్మడానికి వీలు లేదని, విస్తరాకులు సన్న రకమైన ప్లాస్టిక్ లేనివి విక్రయించాలని అన్నారు. మహిళలపై అపారమైన నమ్మకంతో అవకాశం కల్పించామని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో స్టాక్ ఎంట్రీ, ఇతర పనులు చేసేందుకు రెండు కంప్యూటర్, ప్రింటర్ లతో ఏర్పాటు చేయాలని, అవసరమైన సామాగ్రిని కలెక్టరేట్ నుంచి అందిస్తామని అన్నారు. బ్యాగ్ డిపాజిట్, పాదరక్షలు కోసం మహిళా ప్రాంగణం బయట ఒక ర్యాక్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ ద్వారా ఇతర లోగో పదార్థాలు అమ్మవద్దని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ కు మరింత మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం మహిళా మార్ట్ లో ప్లాస్టిక్ కవర్లు కాకుండా క్లాత్ బ్యాగ్స్ వాడాలని అన్నారు. అనంతరం ఖమ్మం మహిళా మార్ట్ లో కొన్ని పదార్థాలు, పిండి వంటలను కొనుగోలు చేసి కలెక్టర్ ఫోన్ పే ద్వారా బిల్ చెల్లించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.

అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

ఖమ్మం జిల్లా : ఏన్కూర్, ఖమ్మం అర్బన్, కల్లూరు రూరల్

భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ, టేకులపల్లి, ఇల్లందు రూరల్, సుజాతనగర్

వార్త

సంప్రదించ వలసిన చిరునామా

జె. వెంకట రత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364